# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

బుధవారం, 4 డిసెంబర్, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## పుష్ప-2 టికెట్ ధరలపై స్టే ఇవ్వలేం

ప్రభుత్వమే అనుమతి ఇచ్చినప్పుడు మేమేం చేయగలం?..


అర్ధరాత్రి బెనిఫిట్ షోలతో పిల్లల పరిస్థితి ఏంటి?

ప్రభుత్వ భూములు తీసుకుని ఏం రాయితీలు ఇస్తున్నట్లు?

పది మందితో సినిమాకు వెళ్తే 8 వేల ఖర్చా? : హైకోర్టు

కౌంటర్ దాఖలుకు నిర్మాతకు ఆదేశం.. 17కు వాయిదా

పుష్ప-2తో స్మగ్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నారని మరో పిటిషన్?



హైదరాబాద్, డిసెంబరు 3: దేశవ్యాప్తంగా క్రేజ్ సంతరించుకున్న పుష్ప-2 టికెట్ ధరలను భారీగా పెంచడంపై తక్షణం స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. టికెట్ - 2వ పేజీలో

# అభివృద్ధిని అడ్డుకుంటే.. ఊరుకునేది లేదు

## బీఆర్ఎస్, బీజేపీలు గూడుపుఠాని చేస్తున్నాయి

ఎలా ఆపాలో మాకు తెలుసు

హైదరాబాద్‌ను న్యూయార్క్, టోక్యోతో సమానంగా అభివృద్ధి చేస్తాం


50 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ ఏర్పాటు

మూసీపై ఎవరెన్ని కుట్రలు చేసినా పునరుజ్జీవం చేసి తీరుతాం

నగర అభివృద్ధికి కేసీఆర్, కేటీఆర్ వద్ద ఏమైనా డాక్యుమెంట్స్ ఉంటే మంత్రివర్గ ఉపసంఘానికి ఇవ్వాలి

అవి సహేతుకంగా ఉంటే స్వీకరిస్తాం

మాకు ఎలాంటి భేషజాలు లేవు.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టీకరణ



గుజరాత్‌కు మోదీ నిధులు తీసుకెళ్తుంటే కిషన్‌రెడ్డి గుడ్లప్పగించి చూస్తున్నారు.. కిషన్‌రెడ్డి మూసీలో మునిగి ఆత్మహత్య చేసుకున్నా ప్రజలు పట్టించుకోరు.

హైదరాబాద్ అభివృద్ధికి మోదీ నుంచి రూ. లక్షన్నర కోట్లు తెస్తే పరేడ్ గ్రౌండ్‌లో కిషన్‌రెడ్డికి సన్మానం చేస్తాం.
- సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 3:** 'హైదరాబాద్ అంటే రాష్ట్రంలోనే కాదు.. ప్రపంచంలోనే ఒక గుర్తింపు ఉంది. విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్ది, న్యూయార్క్, టోక్యో లాంటి నగరాలతో సమానంగా అభివృద్ధి చేయడానికి ప్రభు త్వం కృషిచేస్తోంది. నగరంలో మౌలిక వసతుల కల్పనకు రూ.7వేల కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. ఎస్‌టీపీలు, ఫ్లైఓవర్లు, నాలాల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటున్నాం. నగర అభివృద్ధికి బీఆర్ఎస్, బీజేపీలు సలహాలు, సూచనలు ఇస్తే స్వీకరిస్తాం. హైదరాబాద్‌కు అభివృద్ధికి రూ. లక్షన్నర కోట్లు ఖర్చు పెడితే అద్భుత నగరం అవుతుంది. కానీ, అభివృద్ధిని అడ్డుకుంటామని అనుకుంటే మాత్రం ఊరుకునేది లేదు.. అభివృద్ధిని అడ్డుకునేవారిని ఎలా ఆపాలో మాకు తెలుసు' అని ముఖ్యమంత్రి - మిగతా 2వ పేజీలో



## నేడు పెద్దపల్లిలో యువవికాసం

హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

9వేల మందికి ఉద్యోగ నియామక పత్రాలు

వంద పడకల ఆసుపత్రిగా పెద్దపల్లి దవాఖాన

మంథనికి 50 పడకల సీహెచ్‌సీ మంజూరు

సభ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 3/పెద్దపల్లి:** ప్రజాపాలన విజయో త్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం బుధవారం పెద్దపల్లిలో 'యువ వికాసం' విజ యోత్సవ సభ నిర్వహించనున్నది. వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై, ప్రభుత్వ కొలువులు సాధించిన 9 వేల మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. వీరిలో గ్రూప్ ఎంపికైన వారు 8,143 మంది కాగా మిగిలిన వారు సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, సింగరేణి కొలువులు సాధించిన వారున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీలో భాగస్వాములయ్యే 7 ఏజెన్సీల ఒప్పంద పత్రాలపై సీఎం సంతకం చేయనున్నారు. డిజిటల్ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌తోపాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నారు. యువవికాసం సభ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి పెద్దపల్లి అభివృద్ధికి వరాలు కురిపించారు. పెద్దపల్లి రూరల్ పోలీస్‌స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌తోపాటు ఎలిగేడులో పోలీస్‌స్టేషన్‌ను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఎలిగేడుకు వ్యవసాయ మార్కెట్, పెద్దపల్లి - మిగతా 2వ పేజీలో



## పారదర్శకంగా బిల్డ్ నౌ

అందుబాటులోకి కొత్త ఆన్‌లైన్ విధానం

పట్టణాభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి

నగరంలో రూ.200 కోట్లకుపైగా ఆదాయం ఉన్న వ్యక్తులు 467 మంది


సావిల్స్ గ్రోత్ హబ్ ఇండెక్స్ టాప్ 5 జాబితాలో హైదరాబాద్

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, డిసెంబర్ 3:** భవనాలు, లేఅవుట్లకు పారదర్శకంగా అనుమతులివ్వడాన్ని సులభతరం చేసేందుకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. బిల్డ్ నౌ పేరుతో ఏర్పాటు చేసిన ఈ విధానాన్ని శ్రీధర్‌బాబు మంగళవారం సచివాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏడాది పరిపాలనా కాలంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ జవాబుదారీ ప్రభుత్వాన్ని కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. పట్టణాభివృద్ధిలో గతంలో ఎన్నడూలేని విధంగా అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లోనే ఉం టున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టిపెట్టి, స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో వ్యాపారులకు అనువైన వాతావరణం కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నామని చెప్పారు. రియల్ ఎస్టేట్ రంగంలో హైదరాబాద్ నంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. పర్ క్యాపిటా ఇన్‌కం గ్రోత్ రేటులో 19.3 శాతంతో హైదరాబాద్ నగరం ముందంజలో ఉందని తెలిపారు. అనేక రకాలుగా ఆర్థికాభివృద్ధి చెందుతున్నప్పటికీ రియల్ ఎస్టేట్ రంగం సింహభాగంలో నిలుస్తుం దన్నారు. హైదరాబాద్ ప్రజలే హోం లోన్లు అధికంగా తీసుకుంటున్నారని తెలిపారు. డొమెస్టిక్ రెసిడెన్షియల్ ప్రైజ్ అప్రిషియేషన్స్ నివేదికలో హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. నగరంలో పెరుగుతున్న ఐటీ కంపెనీలతో ఉపాధితోపాటు ఆర్థికవృద్ధి సాధ్యమవుతుందన్నారు.

### 467 మంది ఆదాయం 200 కోట్ల పైనే..

అల్ట్రా హై నెట్ వర్త్ ఇండివిడ్యువల్స్ జాబితాలో హైదరాబాద్ నగరంలో 200 కోట్లకు పైగా ఆదాయం ఉన్న వ్యక్తులు 467 మంది ఉండటం గర్వకారణమన్నారు. ఐటీ, తయారీ, రియల్‌ఎస్టేట్ వంటి అనేక రంగాల్లో హైదరాబాద్ మొదటి స్థానంలో నిలుస్తుందని - మిగతా 2వ పేజీలో




## హరీశ్‌పై ట్యాపింగ్ కేసు
## పంజాగుట్ట ఠాణాలో నమోదు

అధికారాన్ని అడ్డం పెట్టుకొని తన ఫోన్ ట్యాపింగ్ చేశారంటూ..

సిద్దిపేట కాంగ్రెస్ నేత చక్రధర్‌గౌడ్ ఫిర్యాదు

టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుపై కూడా..

**హైదరాబాద్ సిటీబ్యూరో, డిసెంబర్ 3:** రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే పలువురు పోలీసు అధికారులతోపాటు రాజకీయ నాయకులను దర్యాప్తు అధికారులు విచారించిన సంగతి తెలిసిందే. తాజాగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారంటూ మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుపై పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నేత గదగోని చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో ఆదివారం పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, ఈ విషయం మంగళవారం వెలుగులోకి వచ్చింది. అధికారాన్ని అడ్డం పెట్టుకొని తన ఫోన్ ట్యాపింగ్ చేశారని చక్రధర్‌గౌడ్ పంజాగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో హరీశ్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావుపై సెక్షన్ 120(బి), 386, 409, 506, రెడ్ విత్ 34, 66 ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పంజాగుట్ట ఎస్‌హెచ్ వో బీ శోభన్ తెలిపారు. కాగా, హరీశ్‌రావు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డడం టూ చక్రధర్‌గౌడ్ గతం లోనే రాష్ట్ర డీజీపీకి, జూబ్లీహిల్స్ ఏసీపీకి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లు ఆపిల్ కంపెనీ నుంచి అలర్ట్ మేసేజ్ వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. చక్రధర్ గౌడ్ ఫిర్యాదుతో గతంలో రెండుసార్లు పోలీసులు - మిగతా 2వ పేజీలో

# నేడు పెద్దపల్లిలో యువవికాసం

(మొదటి పేజీ తరువాయి)

50 పడకల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడేషన్ రూ.51 కోట్ల అంచనాలతో పరిపా లన ఆమోదం లభించింది. మంథనిలో 50 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ. 22 కోట్ల అంచనా వ్యయంతో ఉత్తర్వులు జారీచేసింది. గుంజపడుగలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పెద్దపల్లిలో పోర్‌లేన్ బైపా స్ రోడ్డుతోపాటు దాదాపు రూ.352 కోట్ల తో ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్లు, రూ.10 కోట్ల అంచనాలతో సబ్‌స్టేషన్ల పను లు, రామగుండంలో రూ.26 కోట్లతో చేపట్టిన నర్సింగ్ కళాశాలను ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ప్రారంభించనున్నారు. రూ.10 కోట్లతో శాతవాహన వర్సిటీ అకాడమిక్ బ్లాక్ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. సభకు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబుతోపాటు పలువురు మంత్రులు, ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్యే విజయరమణారావు హాజరుకానున్నారు. సుమారు లక్ష మంది సీఎం సభకు హాజరవుతారని అధికారులు అంచనా వేసి ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళవారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.

### పెద్దపల్లి దవాఖానకు 100 పడకలు

పెద్దపల్లి జిల్లా ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. పెద్దపల్లి జిల్లాకేంద్రంలోని 50 పడకల ఆసుపత్రిని 100 పడకల దవాఖానగా అప్‌గ్రేడ్ చేయనున్నది. అలాగే మంథని నియోజకవర్గానికి కొత్తగా 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు మంగళవారం జీవో జారీచేసింది. గుంజపడుగులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పెద్దపల్లి హాస్పిటల్ అప్‌గ్రేడ్‌కు రూ.51 కోట్లు , మంథని సీహెచ్‌సీ నిర్మాణానికి రూ.22 కోట్లు, గుంజపడుగు పీహెచ్‌సీకి రూ.2.45 కోట్లు విడుదల చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం పెద్దపల్లిలో పర్యటించనున్న నేపథ్యంలో ఈ మూడు హాస్పిటళ్ల పనులకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేయనున్నారు. ప్రభుత్వ తొలి ప్రాధాన్యం విద్య, వైద్యానికే అని సోమవారం ఆరోగ్య ఉత్సవాల సందర్భంగా ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి మరుసటి రోజే మూడు హాస్పిటళ్లకు సంబంధించిన ప్రకటన వెలువడటం విశేషం.

**మాట నిలబెట్టుకున్న మంత్రి శ్రీధర్‌బాబు:** పెద్దపల్లి ఎమ్మెల్యేగా విజయరమణా రావును గెలిపిస్తే పెద్దపల్లికి బైపాస్ రోడ్డు తీసుకువస్తానని ఎన్నికల ప్రచారంలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ మంత్రి బైపాస్ రోడ్డు పనులకు ప్రభుత్వం నుంచి రూ.82 కోట్లు విడుదల చేయించారు. బైపాస్ రోడ్డు నిర్మాణంతో పెద్దపల్లి ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తీరనున్నది. బైపాస్ రోడ్డు మంజూరుపై పెద్దపల్లివాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హరీశ్‌పై ట్యాపింగ్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

విచారణ చేశారు. హరీశ్‌రావు తన ఫోన్‌ను ట్యాప్ చేయించినట్లు ఫిర్యాదులో పేర్కొన్న చక్రధర్ తన వద్ద ఉన్న ఆధారాలను పోలీసులకు అందించారు.


**చక్రధర్ గౌడ్ ఫిర్యాదులో..:** ప్రజలకు సేవ చేద్దామనే ఉద్దేశంతో 2021లో 'ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్' అనే సంస్థను నెలకొల్పాను. 2022 సంవత్సరంలో సిద్దిపేటలో ఒక ప్రోగ్రాం నిర్వహించి ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. ఒక లక్ష చొప్పున చేయూతను అందించాను.అలాగే 2023లో 150 మంది విడోలకు స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి రూ. ఒక లక్ష చొప్పున ఆర్థిక సహాయం చేశాను. ఆ కార్యక్రమాలకు రాజకీయ నాయకులను ఎవరిని ఆహ్వానించలేదు. ఇలా క్రమంగా సిద్దిపేటలో నా ఎదు గుదలను చూసి హరీశ్‌రావు నాపై కక్ష పెంచుకున్నారు. ఎలాగైనా తనను అంతం చేయాలని తన అధికారాన్ని అడ్డం పెట్టుకొని నాపై అక్రమ కేసులు బనాయించి పలుమార్లు జైలుకు కూడా పంపించాడు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని ఆపిల్ కంపెనీ నుంచి అలర్ట్ మేసేజ్ వచ్చిందని, దీనిపై గతంలో డీజీపీకి ఫిర్యాదు చేశానని తెలిపారు. గంటన్నరపాటు పోలీసులు విచారణ జరిపి, స్టేట్ మెంట్ రికార్డు చేశారని చెప్పారు. అప్పటి టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావు బీఆర్ఎస్ పార్టీలో చేరి.. హరీశ్‌రావుకు సరెండర్ అవ్వాలని, లేకపోతే అక్రమ కేసులు పెడతామని బెదిరింపులకు దిగారని వాపోయారు. తన వ్యక్తిగత ఫోన్‌తో పాటు తన భార్య, డ్రైవర్, తమ కుటుంబ సభ్యుల ఫోన్లు అన్ని ట్యాపింగ్ చేశారని పేర్కొన్నారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు తాను సమాధానం ఇచ్చానని, తాము చెప్పినట్లు వినకపోతే తన కుటుంబాన్ని అంతం చేస్తామంటూ రాధాకిషన్‌రావు బెదిరింపులకు దిగారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌పై తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసి పోరాటం చేస్తున్నానని, న్యాయం జరగకపోతే సుప్రీంకోర్టులో కూడా పిటిషన్ వేసి పోరాటం చేస్తానని చక్రధర్ గౌడ్ స్పష్టం చేశారు.

### లక్ష తప్పుడు కేసులు పెట్టినా సరే.. : హరీశ్‌రావు

సీఎం రేవంత్ తనపై లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపే ప్రసక్తి లేదని మాజీ మంత్రి హరీశ్ రావు కుండ బద్దలు కొట్టారు. మంగళవారం ఎక్స్‌వేదికగా స్పందిస్తూ అడుగడుగునా నిలదీ స్తున్నందుకు, నిజస్వరూపం బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజలపక్షాన ప్రభుత్వంపై ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక కేసులు బనాయిస్తున్నావని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి రేవంత్‌రెడ్డికి చేతనైంది ఒక్కటే పని.. తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు పెట్టడం అని ఆరోపించారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేశావని అంటే యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించాడని, ఇచ్చిన హామీలను ఎగవేస్తుంటే ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు నమోదు చేయించారని విమర్శించారు.

# పౌరసరఫరాల శాఖకు 'స్కోచ్' అవార్డు

## ఏడాదిలో శాఖ పనితీరులో అద్భుతమైన పురోగతి
## కమిషనర్ చౌహాన్‌ను అభినందించిన మంత్రి ఉత్తమ్



**హైదరాబాద్, డిసెంబరు 3:** తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాలశాఖకు 2024 సంవత్సరానికిగాను ప్రతిష్ఠాత్మకమైన 'స్కోచ్' అవార్డు రావటం అభినందనీయమని ఆ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. వినూత్న ఆలోచనలతో వాతావరణ సమాచార పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పంట ఉత్పత్తులు నష్టపోకుండా చర్యలు తీసుకున్నందుకుగాను ఈ అవార్డు లభించినట్లు తెలిపారు. ఏడాదిలో పౌరసరఫరాల శాఖ పనితీరులో అద్భుతమైన పురోగతిని సాధించినట్లు తెలిపారు. మంగళవారం పౌరసరఫరాల భవన్‌లో సమీక్ష నిర్వహించడానికి వచ్చిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి చేతులమీదుగా డీఎస్ చౌహాన్ ఈ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ డీఎస్ చౌహాన్, డైరెక్టర్ ప్రసాద్‌ను మంత్రి అభినందించారు. సమీక్ష అనంతరం మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడినప్పుడు పౌర సరఫరాల కార్పొరేషన్ అప్పు రూ.4,747 కోట్లు ఉంటే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 58,623 కోట్ల అప్పుల్లోకి తీసుకెళ్లిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలో రూ.11,608 కోట్ల అప్పు తీర్చిందని పేర్కొన్నారు.


# అభివృద్ధిని అడ్డుకుంటే.. ఊరుకునేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'హైదరాబాద్ రైజింగ్' వేడుకల్లో సీఎం మాట్లాడారు. 'రాష్ట్ర ఆదాయంలో 60 శాతం హైదరాబాద్ నుంచే వస్తుంది. ఈ నగరాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనపైన ఉంది. గత పదేళ్లు అధికారంలో ఉన్న వాళ్లు నగరాభివృద్ధిని పట్టించుకోలేదు. ప్రజాపాలన కోసం ఏడాది క్రితం రాష్ట్ర ప్రజలు ఇదే రోజు తీర్పు ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించాం. ఆరోగ్య శ్రీ పరిధిని రూ.10 లక్షల వరకు పెంచాం. మెట్రోను హైదరాబాద్‌కు తీసుకొచ్చింది గత కాంగ్రెస్ ప్రభుత్వమే. రీజినల్ రింగ్‌రోడ్డు తెలంగాణకే మణిహారం. రూ. 35 వేల కోట్లతో 360 కిలోమీటర్ల రీజినల్ రింగ్‌రోడ్డుకు ప్రయత్ని స్తున్నాం. ఓర్‌ఆర్‌ఆర్‌కు అనుబంధంగా ముచ్చర్ల ప్రాం తంలో 40 నుంచి 50 వేల ఎకరాల్లో అద్భుతమైన ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. టోక్యో, న్యూయార్క్‌తో పోటీ పడేలా దానిని నిర్మిస్తాం' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. గత సీఎం కేసీఆర్ అబద్ధాలతో గడిపారని.. పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పారు.. కా నీ, హైదరాబాద్ నగర అభివృద్ధికి ఆయ న చేసిందేమి లేదని సీఎం మండిపడ్డారు. కాలుష్యం పెరిగి.. ఢిల్లీ, ముంబై, చైన్నై, కోల్‌కతా నగరాలు ప్రజలు నివసిం చేందుకు వీ లులేకుండా మారాయని, ఇప్పుడు హైదరాబా ద్‌ను పట్టించుకోకపోతే వచ్చే పదేళ్ల తర్వా త ఢిల్లీ పరిస్థితే ఇక్కడ వస్తుందన్నారు. వచ్చే ఏడాదికి భవిష్యత్ ప్రణాళికలు మనం సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

### ఐటీ అభివృద్ధికి పునాదులు

నగరంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కృష్ణా జలాలనే కాదు.. గోదావరి జలాలను తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్‌దని.. కాంగ్రెస్ ముందుచూపుతో వ్యవహరించడం వల్లే హైదరాబాద్ నగరంలో తాగు నీటి సమస్య పరిష్కారమైందని సీఎం చెప్పారు. హైదరాబాద్‌కు మెట్రోను తీసుకొచ్చేందుకు ఆనాడు కేంద్రమంత్రిగా జైపాల్ రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిం చింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ కృషి వల్లే హైదరాబాద్ నగరానికి పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. హైదరాబాద్‌లో ఐటీని చంద్రబాబునాయుడు ప్రారంభిస్తే.. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరింత ముందుకు తీసుకెళ్లారని తెలిపారు. 'రీజినల్ రింగ్ రోడ్డు నుంచి రేడియల్ రోడ్లు నిర్మించి నగరాన్ని మరింత అభివృద్ధి చేయనున్నాం. ఇబ్రహీంపట్నంలో అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్‌లో కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుకు ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ట్యాంక్ బండ్‌ను మురికి కూపంగా మార్చింది. ఓల్డ్ సిటీని ఇస్తాంబుల్ చేస్తానని ప్రజలను మోసం చేశారు. పదేళ్లలో నగరానికి కావల్సిన శాశ్వత అభివృద్ధిని గత ప్రభుత్వం విస్మరించింది. దేశంలో ఏ నగరాన్ని చూసినా




సమస్యలమయమే. ఆ నగరాల నుంచి మనం గుణపాఠం నేర్చుకోవాలి. హైదరాబాద్ నగరం అలా మారకుండా జాగ్రత్త పడాలి. అందుకే హైదరాబాద్ నగరంలో మూసీ పునరుజ్జీవనం జరగాలి. నగరంలో వరదల నియంత్రణకు రోడ్లపై వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మిస్తున్నాం. నగరంలోని 141 ప్రాంతాల్లో వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ నిర్మించాలని అధికారులకు ఆదేశించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

### రియల్ ఎస్టేట్ ఆదాయం పెరిగింది

రియల్ ఎస్టేట్ పడిపోయిందని ఎంత విషప్రచారం చేసినా మేం వెనక్కి తగ్గేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. 'ఏప్రిల్, 2023 నుంచి నవంబర్ 30, 2023 వరకు మీరు గమ నించండి. మేం అధికారంలోకి వచ్చిన తరువాత ఏప్రిల్ 1, 2024 నుంచి నవంబర్ 30, 2024 వరకు మా పాల నకు తేడా చూడండి. మా పాలనలో 29 శాతం ఎక్కువ అభి వృద్ధి జరిగింది.. రియల్ ఎస్టేట్ ఆదాయం పెరిగింది తగ్గ లేదు. ఇది మా నిబద్ధతకి నిదర్శనం. హైడ్రా చెరువుల ఆక్ర మణ దారుల గుండెల్లో గుబులు పుట్టించింది.' అని సీఎం చెప్పారు.

### ఎన్ని నిధులు తీసుకోస్తావో చెప్పు కిషన్‌రెడ్డి?

'మూసీ ప్రక్షాళన వద్దని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అంటున్నారు. మోదీ కంటే మంచి పేరు వస్తుందనే కిషన్‌రెడ్డి మా కాళ్లల్లో కట్టెలు పెడుతున్నారు. నువ్వు మూసీలో పడుకున్నా.. మూసీలో మునిగి ఆత్మహత్య చేసుకున్నా.. మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం. మీకు చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుంచి మూసీ ప్రక్షాళనకు రూ.25 వేల కోట్లు నిధులు తీసుకురా? పేదలపై మొసలి కన్నీరు కార్చొద్దు. పేదలకు ఇళ్లు కట్టించేందుకు రూ. 10 వేల కోట్లు తీసుకుస్తే.. అందుకు కావాల్సిన భూములను మేం సమకుర్చుతాం, పేదలకు మంచి అపార్ట్‌మెంట్స్ కట్టిచ్చి మంచి భవిష్యత్ ఇద్దాం. మోదీ గుజరాత్‌కి గిఫ్ట్ సిటీ తీసుకుపోయిండు. నువ్వు తెలంగాణకు ఏం గిఫ్ట్ తెచ్చినవ్..? రెండో సారి కేంద్రమంత్రి అయిన నువ్వు రాష్ట్రానికి ఏం నిధులు తీసుకొచ్చినవ్..? సమాధానం చెప్పాలి. నగరంలో మెట్రో విస్తరణకు రూ.35వేల కోట్లు అవసరం ఉంది.. మీరు ఎన్ని నిధులు తెస్తారో చెప్పండి . గుజరాత్ మెట్రోకు, చెన్నైకి మెట్రోకు నిధులు ఇచ్చారు.. హైదరాబాద్ మెట్రో విస్తరణకు ఎందుకు ఇవ్వరు..? హైదరాబాద్‌కు తాగునీటికి కోసం గోదావరి జలాల తరలించడానికి రూ.7వేల కోట్లు కావాలి. కేంద్రం నుంచి నువ్వు ఎంత తెస్తావ్..? రీజినల్ రింగ్ రోడ్డుకు, రేడియల్ రోడ్లకు రూ.50 వేల కోట్లు కావాలి. కేంద్రం నుంచి నువ్వు ఎన్ని నిధులు తెస్తావ్.. ?, నితిన్ గడ్కరీ దగ్గర మన ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉన్నాయి. మీరు ఎన్ని నిధులు ఇప్పిస్తారో జవాబు చెప్పాలి. మోదీ గుజరాత్‌కు నిధులు, ప్రాజెక్టులు తీసుకెళుతుంటే నువ్వు గుడ్లు అప్పగించి చూస్తున్నావు..? మూసీలో పడుకోవడం కాదు. మోదీని తీసుకొచ్చి మూసీని చూపించు. పరిస్థితి ఎంత దుర్భరంగా ఉందో తెలుస్తుంది. మూసీ అభివృద్ధి ఎందుకు అడ్డుకుంటున్నారు..? హైదరాబాద్ మరో ఢిల్లీ కావాలా.. ?. మనం ఈ మురికి కూపంలో మగ్గాల్సిందేనా..? తెలంగాణ ప్రజలు ఒకసారి ఆలోచన చేయాలి 'అని సీఎం అన్నారు.

### నగర అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం

నగర అభివృద్ధిని బీఆర్ఎస్, బీజేపీలు గూడుపుఠానిగా మారి అడ్డుకోవాలని చూస్తున్నారని సీఎం నిప్పులు చెరిగారు. నగర అభివృద్ధి కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబుతో కలిసి మంత్రివర్గ ఉపసంఘం వేస్తున్నట్లు సీఎం తెలిపారు. నగర అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తారని చెప్పారు. రాజకీయ పార్టీలతో పాటు మేధావులు కూడా సలహాలు, సూచనలు ఇవ్వొచ్చన్నారు. 'బీఆర్ఎస్, బీజేపీకి నేను ఈ వేదికగా పిలుపునిస్తున్నా. మీ పాలసీ డాక్యుమెంట్ తీసుకురండి. తండ్రీ, కొడుకులు (కేసీఆర్, కేటీఆర్) పాలసీ డాక్యుమెంట్ తెలంగాణ సమాజానికి చూపండి. సహేతుకమైతే నూటికి నూరు శాతం మీ ప్రతిపాదనతో ముందుకెళ్తాం. ఇద్దరు గూడుపుఠానితో అడ్డుకోవాలని చూస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా మన భవిష్యత్ ప్రణాళిక మనమే సిద్ధం చేసుకుందాం. గోదావరి జలాలు మూసీలో పారాలి. అప్పుడే నగరంలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతుంది. ఏది చేసినా అడ్డుకుంటామంటే కుదరదు. తప్పులు, అప్పులు తప్ప గత ప్రభుత్వం చేసిందేం లేదు. మాపై కోపంతో నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలను శిక్షించొద్దు. నగర అభివృద్ధిని అడ్డుకోవద్దు. హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దే బాధ్యత మేం తీసుకుంటాం.' అని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.

# పారదర్శకంగా బిల్డ్ నౌ

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న జీసీసీల్లో 21% హైదరాబా ద్‌లోనే ఉన్నాయని స్పష్టం చేశారు. ఏడాదికాలంలో అమలు చేస్తున్న పారిశ్రామిక అనుకూల వాతావరణం కారణంగా అనేక ప్రపంచస్థాయి కంపెనీలు హైదరాబాద్ ఏర్పాటు ముందుకొచ్చాయని పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో ఐటీ, జీసీసీ కంపెనీలకు సుమారు 34 మిలియన్ చదరపు అడు గుల ఆఫీస్ స్పేస్ కావాల్సి ఉందని, దీంతోపాటు రిటైల్, తయారీ రంగాలకు సంబంధిం చి కూడా ఆఫీస్ కావాలని నివేదిక వస్తున్నట్టు వెల్లడించారు. ఏడాది కాలంలో 22 శాతం లే అవుట్లకు అనుమతులు మంజూరు చేసినట్టు పేర్కొన్నారు. హైదరాబాద్ నగరాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు చేపడు తున్నట్టు స్పష్టంచేశారు. హైద రాబాద్ నగరం ఇప్పటికే ప్రగతిపథంలో దూసుకుపోతుం దన్నారు. సావిల్స్ గ్రోత్ హబ్ ఇండెక్స్ నివేదికలో ప్రపంచంలో టాప్-5 నగరాల్లో హైదరాబాద్ స్థానం సాధించినట్టు పేర్కొన్నట్టు తెలిపారు. ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలపాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా సరళీకృత పాలనా విధానాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

### ఫిబ్రవరి 1 నుంచి కొత్త విధానం

అన్ని శాఖల్లో కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీ వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నూతన భవన అనుమ తులను ఆన్‌లైన్‌లోనే ఆమోదించేలా కార్యాచరణ రూపొం దించినట్టు పేర్కొన్నారు. డ్రాయింగ్ ఆటో స్క్రూటినీలో అనుమతుల ప్రక్రియ ఆలస్యమవుతుందని తమ దృష్టికి వచ్చినట్టు తెలిపారు. అందుకే కొత్త టెక్నాలజీ ద్వారా వినియోగదారులకు అంతరాయం లేని సేవలు అందించేందుకు బిల్డ్ నౌ విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చినట్టు చెప్పారు. ఈ విధానం ద్వారా దేశంలో అత్యంత వేగవంతమైన డ్రాయింగ్ ఆటో స్క్రూటినీ జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్లాట్ ఫాం ఏఐ ఆధారిత చాట్ సపోర్ట్ సిస్టమ్‌ను కలిగిఉందని, భవన నియమాలు, నిబంధనలపై తక్షణ సమాచారాన్ని పొందడానికి ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుందన్నారు. 2డీలో భవన ప్రణాళికలను తనిఖీచేయడానికి బదులుగా 3డీలో తనిఖీ చేసి వివరాలను ధృవీకరించుకోవచ్చని పేర్కొన్నారు. కొత్త విధానంతో హై రైజ్ భవనాల ఆమోదానికి పట్టే సమయం 21 రోజుల నుంచి 15 రోజులకు తగ్గుతుందని, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేయడానికి 15 రోజుల నుంచి 10 రోజులకు తగ్గుతుందని చెప్పారు. ఈ వ్యవస్థను రెరాతో కూడా అనుసంధానం చేస్తున్నట్టు తెలిపారు. ఈ విధానంపై ఆర్కిటెక్టులు, ప్రభుత్వ అధికారులు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లకు రాబోయే రోజుల్లో శిక్షణ ప్రారంభిస్తామని, డిజిటల్ గవర్నెన్స్‌లోని కొత్త విధానం 2025 ఫిబ్రవరి 1 న ప్రారంభం కానుందని స్పష్టంచేశారు.

# రాష్ట్రంలో మతకల్లోలాలు పెరిగాయి

## బీజేపీ విద్వేషానికి అడ్డుకట్ట వేయాలి: కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, డిసెంబరు 3:** రాష్ట్రంలో కాంగ్రెస్ ఏడాది పాలనలో మతకల్లోలాలు పెరిగాయని, ప్రజల ప్రశాంత జీవనానికి విఘాతం కలుగుతోందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ప్రస్తుతం తెలంగాణలో లౌకికత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా బీజేపీ ప్రోత్సహిస్తున్న విద్వేశానికి అడ్డుకట్ట వేయాలన్నారు. తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడె రాజీవ్‌సాగర్, క్రిస్టియన్ జేఏసీ అధ్యక్షుడు సాల్మాన్‌రాజ్ ఆధ్వర్యంలో క్రిస్టియన్ సంఘాల నేతలతో మంగళవారం ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు యత్నించే శక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. లౌకిక వ్యతిరేకశక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ నే ఉంటామని చెప్పారు. ఆ తర్వాత గంగపుత్ర సంఘం నేతలు కవితను కలిశారు.



# లక్ష తప్పుడు కేసులు పెట్టించినా.. ప్రజల కోసం ప్రశ్నిస్తూనే ఉంటా

## నాపై అక్రమ కేసులు బనాయిస్తున్నావ్
## రేవంత్‌రెడ్డీ.. ఇవి తప్ప నీకేంచేత కాదు: హరీశ్ రావు

**హైదరాబాద్, డిసెంబరు 3:** "అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తూ.. నీ నిజస్వరూపాన్ని బట్టబయలు చేస్తూ.. ప్రజల పక్షాన నిన్ను ప్రశ్నించడాన్ని భరించలేక నాపై అక్రమ కేసులు బనాయిస్తున్నావ్. మిస్టర్ రేవంత్‌రెడ్డీ.. నాపై లక్ష తప్పుడు కేసులు పెట్టించినా సరే.. నేను భయపడను. ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటా. తప్పు చేసి దబాయించడం, మాట మార్చడం.. నీ తప్పులు ఎత్తి చూపిన వారిపై అక్రమంగా కేసులు బనాయించడం.. ఇవి తప్ప నీకేం చేతకాదు" అని మంగళవారం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. "రుణ మాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేశావన్నందుకు యాదగిరిగుట్ట పోలీస్ స్టేషన్‌లో తప్పుడుకేసు పెట్టించావు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్‌రెడ్డిఅని అన్నానని.. బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించావు.

# పుష్ప-2 టికెట్ ధరలపై స్టే ఇవ్వలేం

(మొదటి పేజీ తరువాయి)

ధరలు పెంచుకోవడానికి ప్రభుత్వమే స్వయంగా అనుమ తిస్తే తామేం చేయగలమని ప్రశ్నించింది. అయితే కుటుం బంతో సినిమాకు వెళ్లాలంటే అవుతున్న ఖర్చుపై ఆందోళన వ్యక్తం చేసింది. పది మంది సినిమాకు వెళ్తే రూ.8 వేలు ఖర్చవుతోందని వ్యాఖ్యానించింది. అర్ధరాత్రి, తెల్లవారు జామున ప్రదర్శిస్తున్న బెనిఫిట్ షోలకు పిల్లలు వెళ్తే వారికి వచ్చే అనారోగ్యం పరిస్థితేంటని ప్రశ్నించింది. ప్రభుత్వ భూములు తీసుకుని నిర్మించిన థియేటర్లు, ఆస్పత్రులు రాయితీలు ఇస్తామని ఒప్పందాలు చేసుకుని వాటిని అమలు చేయడం లేదని వ్యాఖ్యానించింది. పుష్ప-2 సినిమా టికెట్ ధరలు పెంచుకోవడానికి అనుమతి ఇవ్వడంతోపాటు అర్ధరాత్రి ఒంటి గంటకు, తెల్లవారు జామున 4 గంటలకు ఆరు, ఏడు షోల ప్రదర్శనకు అనుతివ్వడం అక్రమమని, ప్రభుత్వానికి ఆ అధికారం లేదని పేర్కొంటూ చందానగర్‌కు చెందిన సతీశ్ కమాల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశా రు. పిటిషనర్ తరఫున న్యాయవాది పి.శ్రీనివాసరెడ్డి వాదన లు వినిపిస్తూ.. టికెట్ రేట్లపై అదనంగా వసూళ్లకు అనుమ తినివ్వడం అక్రమమని తెలిపారు. పెంచిన ఆదాయం దానధర్మాలకు ఇవ్వడం లేదని, నిర్మాత జేబుల్లోకి వెళ్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో చలి ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ చెప్పిన నేపథ్యంలో అర్ధరాత్రి, తెల్లవారు జామున అదనపు షోలు ప్రమాదకరమని పేర్కొన్నారు. మైత్రీ మూవీస్ తరఫున న్యాయవాది వాదిస్తూ చాలా ఎక్కువ బడ్జెట్ పెట్టి తీసిన సినిమా అని, నిర్మాత నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశంతోనే కొద్దిరోజులపాటు ధరలు పెంచుకునేందుకు ప్రభుత్వం వెసులుబాటు ఇచ్చిందని తెలిపారు. బెనిఫిట్ షోలు కేవలం అభిమానుల కోసం మాత్రమేనని చెప్పారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా మైత్రీ మూవీసకు ఆదేశాలు జారీ చేస్తూ విచారణను 17వ తేదీకి వాయిదా వేసింది. కాగా, పుష్ప-2 సినిమా ద్వారా స్మగ్లింగ్‌ను ప్రోత్సహిస్తున్నారని, సమాజానికి చెడు సందేశం ఇస్తున్న సినిమాను అడ్డుకోవాలంటూ సికింద్రాబాద్‌కు చెందిన సరారపు శ్రీశైలం అనే వ్యక్తి హైకోర్టులో మరో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ మౌసమీ భట్టాచార్య.. సెన్సార్ బోర్డు అనుమతి ఇచ్చిన తర్వాత సినిమాను అడ్డుకోవాలని కోరడం ద్వారా పిటిషనర్ కోర్టు టైం వృథా చేశారంటూ జరిమానా విధించారు. ఈ జరిమానా ఎంత అనేది తెలియజేస్తామని, దీనిని అక్రమ రవాణా బాధితులు, మహిళలు, పిల్లల కోసం ఖర్చు పెట్టాలని పేర్కొన్నారు. కేవలం టీజర్ చూసి ఊహించుకుని చివరి నిమిషంలో సినిమా అడ్డుకోవాలని పిటిషన్ వేయడం సమంజసం కాదని, సినిమాను అడ్డుకుంటే నిర్మాత, డైరెక్టర్ తీవ్రంగా నష్టపోతారని వ్యాఖ్యానించారు.

# ఆదిభట్ల అర్బన్ డే ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ




ఇబ్రహీంపట్నం: డిసెంబర్ 3 వాయిస్ టుడే: అర్బన్ డే ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీ ఆదిభట్ల మున్సిపాలిటీలో నిర్వహించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళపల్లి చౌరస్తా నుండి మంగళపల్లి గ్రామం వరకు ర్యాలీ నిర్వహించారు. వార్డు కార్యాలయంలో ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. మున్సిపల్ సిబ్బందికి పిపిఈ కిట్లు అందించి, ఉత్తమ సిబ్బందిని శాలువాతో సన్మానించారు. వైద్యులచే హెల్త్ చెకప్ నిర్వహించి మందులు అందించడం జరిగింది. అనంతరం నిర్వహించిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఏ రాష్ట్రంలో చేయని విధంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ 21 వేల కోట్ల రూపాయలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసిందన్నారు. రంగారెడ్డి జిల్లాలో సుమారుగా 18 వేల రుణాలు మాఫీ కాలేదు, అందులో నిన్నటి వరకు 12000 వేల రుణాలు మాఫీ అయ్యాయని మిగతా నాలుగైదు వేల రుణమాఫీ కూడా అతి త్వరలో సంపూర్ణంగా చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమాజానికి ప్రజా అవసరాలకు అనుగుణంగా మండలాల వారిగా 213 అంబులెన్స్ లను అందుబాటులో ఉంచారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు పేద ప్రజల వైద్యం కోసం ఆరోగ్యశ్రీ తీసుకువస్తే, ప్రజా పాలనలో వైద్య ఖర్చులను ఐదు లక్షల నుంచి పది లక్షలకు పెంచారన్నారు. మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, 500 రూపాయలకే సిలిండర్, త్వరలో ఇందిరమ్మ ఇళ్లను అదేవిధంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా వారి సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న, వైద్యం కోసం ఖర్చు చేసిన డబ్బులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా దరఖాస్తు చేసుకొని పొందవచ్చు అని తెలిపారు. అదేవిధంగా వైద్యంలో అత్యవసరమైన ఖరీదైన వైద్యం అందని వారికి ఎల్ఓసి ద్వారా అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్ కృష్ణంరాజు, స్థానిక నాయకులు కొప్పు జంగయ్య, కీలు కత్తి భాస్కర్ గౌడ్, చనమోని రమేష్ ముదిరాజ్, మరియు మంగళపల్లి గ్రామ ప్రజలు, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వికలాంగులు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో దూసుకుపోవాలి

### డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి

సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): వికలాంగులు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో దూసుకు పోవాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని బౌద్ధ నగర్ డివిజన్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మోతే శ్రీలత శోభన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ అంగవైకల్యం అనేది శారీరకంగా వైకల్యంగా ఉన్నా మానసికంగా వారు దృఢంగా ఉంటారని కొనియాడారు. వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దివ్యాంగుల విషయంలో సహాయం చేసేందుకు ఎల్లప్పుడూ ముందు ఉంటాయని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల విషయంలో వారి అభివృద్ధి కోసం పాటుపడుతుందని అన్నారు. అనంతరం జిహెచ్ఎంసి వర్కర్లకు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ నగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ ,సీతాఫల్మండి డివిజన్ కార్పొరేటర్ కుమారి శ్యామల హేమ, తోపాటు జిహెచ్ఎంసి అధికారులు డిప్యూటీ కమిషనర్ సుభాష్, డిపిఓ శ్రీనాథ్, శానిటేషన్ డి ఈ వెంకటేష్, పలు బస్తీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వయంకృషి కళాశాలలో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రపంచ అంగ వైకల్య దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు స్వయంకృషి కళాశాలలో ప్రిన్సిపాల్ మంజుల కళ్యాన్ ఆధ్వర్యంలో బిఎడ్ స్పెషల్ ఎడ్యుకేషన్ అంగవైకల్య విద్యార్థులు, ఆటపాటలతో, డ్రామా మొదలగు వంటి కార్యక్రమాలు క్విజ్ పోటీలతో ప్రపంచ అంగవైకల్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సుశీల్ పాల్గొని అంగవైకల్య విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని మానసికంగా దృఢంగా తయారవ్వాలని వారికి ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని అందించారు. కార్యక్రమంలో అంగవైకల్య విద్యార్థులు, ప్రముఖులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల ఇండ్లు కూల్చి నందుకా సంబరాలు

### మేకల సారంగపాణి



సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆరు గ్యారంటీ ల అబద్ధమాడి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీ నిడబెట్టుకోక పోగా రాష్ట్ర ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్నారని సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే బీజేపీ మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి విమర్శించారు. ఏడాది పాలన సంబరాల పేరుతో ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని అసలు రాష్ట్రంలో నిధులు ఉన్నాయా అని సారంగపాణి రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని విమర్శించారు. రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలందరూ మీ ఆరు గ్యారంటీ లను నమ్మి ఓటేస్తే వారిని బజారు న పడేసిన ఘనత కాంగ్రెస్ దేనని, అన్ని రంగాలలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని, ఇక కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, ఉద్యమాలే వాళ్లకు దిక్కని, ప్రజా పోరాటాల ద్వారానే కాంగ్రెస్ ను గద్దె దించుతామని మేకల సారంగపాణి అన్నారు. ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతోనే సికింద్రాబాద్ నియోజకవర్గంలోనీ అన్ని డివిజన్లో బిజెపి బైక్ ర్యాలీ నిర్వహించిందని, ఇక నుండి అనేక రూపాలుగా కాంగ్రెస్ నిజారూపాన్ని బట్టబయలు చేస్తామని, వెంటనే ఇచ్చిన హామీ హామీలను నిలబెట్టుకోవాలని రేవంత్ రెడ్డి ని హెచ్చరిస్తున్నామన్నారు. లేకుంటే ఆరు గ్యారెంటీలు 66 మోసాలను బిజెపి నిరంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో మీ ప్రభుత్వం పై పోరాటం చేసి నిలదీస్తామని అన్నారు. ఈ బైకు ర్యాలీ కార్యక్రమంలో బిజెపి నాయకులు కందటి నాగేశ్వర్ రెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, రవి ప్రసాద్ గౌడ్, కంటెస్టెడ్ కార్పొరేటర్లు శారదామల్లేష్, మేకల కీర్తి హర్ష కిరణ్, పోచయ్య యాదవ్, వెంకటేష్ గౌడ్, ప్రకాష్ గౌడ్,ఆకారం రమేష్, కన్నాభిరామ్, అనిత,శ్యాంసుందర్, ప్రభు గుప్తా, మణికంఠ వీరన్న, భాస్కర్ గిరి, డివిజన్ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, రాము వర్మ, శ్రీధర్ రావు , నీలం శ్రీనివాస్, సతీష్ రాజ్, సేతు మహేష్, రాజేష్ నాయర్, దత్త సాయి, నాగమల్లేశ్వరి, అనూష, కళావతి, సరోజిని, మంజుల, రాజేష్ ముదిరాజ్, జమ్మికుంట వేణు, శ్రీనివాస్ చారి, ఆకుల శ్రీనివాస్, అయ్యప్ప రెడ్డి, కరుణాకర్, భాస్కర్,వనమాల శ్రీనివాస్,ఈ ఎల్ ప్రతాప్, యుద్ధ వీర్, వెంకటేష్ యాదవ్, సత్యనారాయణ, అరవింద్, రవి, ప్రశాంత్ రెడ్డి, సింహాచలం బాబు, దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

# అక్కను హతమార్చిన హంతకుడి అరెస్ట్




ఇబ్రహీంపట్నం: డిసెంబర్ 3 వాయిస్ టుడే: తోడబుట్టిన అక్క అని కనికరం లేకుండా అతి కిరాతకంగా క్రూరమైన హత్య చేసిన నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివీ రాజు సమక్షంలో ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ నేతృత్వంలో బృందాలుగా ఏర్పడి పర్యవేక్షించి పోల్కంపల్లి గ్రామ శివారులోని జనహర్ష వెంచర్లో హంతకుని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

ఆదివారం ఉదయం హత్యకు గురైన కానిస్టేబుల్ నాగమణి భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసిన పోలీసులు హంతకుని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. హంతకుడు కొంగర పరమేశ్ ను పోలీసులు విచారించగా తన అక్క అయిన నాగమణి అదే గ్రామానికి చెందిన వ్యక్తిని కులాంతర వివాహం చేసుకోవడంతో భరించలేకపోయాను అని వెల్లడించాడని తెలిపారు.

నిందితుడికి ఇద్దరు అక్కలు ఉన్నారు. అతని పెద్ద అక్కకు 2009లో పెళ్లి జరిగింది. ఆ తర్వాత నిందితుడి తల్లిదండ్రులు గత పది సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆ తర్వాత మృతురాలు నాగమణి వివాహం వాళ్ల మామ కుటుంబ సభ్యుల సహకారంతో 2014లో ఎంపీ పటేల్ గూడా గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిపించారు. ఆ సమయంలో ఆమెకు రాయపోలు గ్రామంలోని ఒక ఎకరం భూమిని బహుమతిగా ఇచ్చారు. అనంతరం వీరిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతూ ఉండడంతో కొన్నాళ్లకి అతనితో విడాకులు తీసుకోవడం జరిగిందని, ఆ తర్వాత మృతురాలు నిందితుడు ఇద్దరూను వాళ్ళ మామ వద్ద రాయపోలు గ్రామంలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన బండారి శ్రీకాంత్ తో గతంలోనే పరిచయం ఉండడంతో వారి మధ్య ప్రేమ ఏర్పడిందని తెలుసుకున్న మృతురాలు కుటుంబ సభ్యులు ఆమెను ఎంతగా వారించినా వినకపోవడంతో ఆమెపై ఉన్న ఎకరం భూమిని తన పేరు మీదికి మార్చాలని నిందితుడు పరమేష్ కోరగా ఆమె అంగీకరించి అతనికి తిరిగి ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం మృతురాలు హయత్ నగర్ లో ఒక హాస్టల్లో ఉంటూ జీవనం సాగించింది. అక్కడే ఉంటూ చదువుకుంటూ 2020లో పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది కుషాయిగూడ, హయత్ నగర్ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహించిందని అన్నారు. ఫిర్యాదుదారుడు బండారి శ్రీకాంత్ నాగమణి కలిసి గత నెల పదో తారీఖున శ్రీకాంత్ కుటుంబ సభ్యుల సమక్షంలో యాదగిరిగుట్టలో వివాహం చేసుకోవడం జరిగింది. వనస్థలిపురం సమీపంలో ఒక ఇంటిని అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నారు. బండారి శ్రీకాంత్ ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి కావడంతో, కులాంతర వివాహం తన ఇష్టానికి వ్యతిరేకంగా చేస్తుకుందని నిందితుడు పరమేష్, నాగమణిపై కోపంతో కక్ష పెంచుకున్నాడు. స్నేహితులు బంధువులు తనను చిన్నచూపు చూస్తున్నారనే భావనతో సమాజంలో తనకు విలువ తగ్గుతుందని తన అక్కను అంతమొదించడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు. బండారి శ్రీకాంత్ నాగమణి రెండో తారీఖు నా ఆదివారం సెలవు దినం కావడంతో సొంత గ్రామమైన రాయపోలుకు రావడం జరిగింది. ఇది గమనించిన పరమేష్ అతని స్నేహితుడు అచ్చన శివ సాయంతో మూడో తారీకు సోమవారం ఉదయం మృతురాలు నాగమణి విధులకు హాజరు కావడానికి తన స్కూటీపై బయలుదేరుతుండగా దారికాచి మార్గమధ్యలో అడ్డుకొని తన కారుతో ఢీ కొట్టడంతో స్కూటీ పైనుంచి నాగమణి కింద పడిపోగానే తన వెంట తెచ్చుకున్న కత్తితో మెడపై వేటు వేశానని దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందిందని నిందితుడు పరమేష్ తెలిపాడని పోలీసులు వెల్లడించారు.

## సంక్షేమ పథకాలపై ప్రజలకు కళాజాత బృందాచే అవగాహన



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 3 వాయిస్ టుడే: ప్రజా పాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు కళాజాత బృందాలు అవగాహన కల్పించారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం డీపీఆర్వో ఆధ్వర్యంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లాలోని వివిధ మండలల్లోని గ్రామాల్లో కళాజాత బృందాలు తమ ఆట పాటలతో 6-గ్యారంటీలు, పలు అభివృద్ధి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రదర్శనలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పేద బడగు బల హీన వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పలు అభివృద్ధి సంక్షేమ పథకాలపై రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిరాల గ్రామంలో, ఇమామ్ గూడ గ్రామంలో, తుక్కుగూడ బస్ స్టాండ్ ఆవరణలో ప్రజా పాలన విజయోత్సవ కళాయాత్రలో భాగంగా సాంకృతిక సారథి అనిల్ కుమార్ బృందం ప్రదర్శన నిర్వహించారు. అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో అనాజ్ పూర్ గ్రామంలో ప్రజా పాలన విజయోత్సవాల సందర్భంగా జే.యాదయ్య, కళా బృందం ప్రదర్శన నిర్వహించారు. కొందుర్గ్ పెద్దఎల్కిచెర్ల గ్రామంలో ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మల్లంపల్లి రాజుకళా బృందంచే ప్రదర్శన నిర్వహించారు.

## రహదారుల అభివృద్ధి పనులకు 120 కోట్లు మంజూరు

### ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

### హర్షం వ్యక్తం చేసిన నియోజకవర్గ ప్రజలు



ఇబ్రహీంపట్నం: డిసెంబర్ 3 వాయిస్ టుడే: నియోజకవర్గంలో అంతర్గత రహదారుల అభివృద్ధి పనులకు 120 కోట్లు మంజూరు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి పనులలో భాగంగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డవలప్ మెంట్ మరియు హైదరాబాద్ రోడ్ డవలప్ మెంట్ కార్పొరేషన్ శాఖల ద్వారా అంతర్గత రహదారుల పనులకు కోసం 120 కోట్ల రూపాయలను సీఎం రేవంత్ రెడ్డి నుండి నియోజక వర్గానికి మంజూరి చేయించినట్లు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. ఇబ్రహీంపట్నం చౌరస్తా నుండి ఆక్టోపస్ వరకు రోడ్డు నిర్మాణం. ఇంజాపూర్ నాగార్జున సాగర్ రోడ్డు నుండి తొర్రూర్ వరకు, ఇంజాపూర్ హయత్ నగర్ నుండి మునుగనూర్ వరకు. వనస్థలిపురం సాహెబ్ నగర్ నుండి హయత్ నగర్ వరకు, రోడ్డు నిర్మాణ అభివృద్ధి పనులకు మొత్తం 120 కోట్ల రూపాయల నిధులను ఆదివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంజూరు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చొరవతో నిధులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షణ వ్యక్తం చేశారు.



## ముగిసిన భూటాన్ ఇంటర్నేషనల్ స్టడీ టూర్

### తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.నర్సింగరావు

హైదరాబాద్, డిసెంబర్ 03 : (వాయిస్ టుడే) నవంబర్ 28 నుండి డిసెంబర్ 3 వరకు ఇంటర్నేషనల్ స్టడీ టూర్ మొదటి సారి భూటాన్లో నిర్వహించినట్లు తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టూర్ లో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు. జ్ఞానం పెంపొందించుకునేందుకు ఎలాంటి టూర్ లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ మేరకు మంగళవారం టూర్ ముగించుకొని హైదరాబాద్ చేరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కే.హుస్సేన్ వల్లి, ఉపాధ్యక్షులు కేవీ రమణ మూర్తి, బీ.దుర్గాప్రసాద్, సంయుక్త కార్యదర్శి జీ.నాగరాజు, సీనియర్ సభ్యులు తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు.

## హాబ్సిగూడ రామాలయం నూతన ధర్మకర్తత్వ మండలి చైర్మన్‌గా చింతల బాబురావు



సికింద్రాబాద్, డిసెంబర్ 0 3 (వాయిస్ టుడే ప్రతినిధి): హాబ్సిగూడ లోని రామాలయం టెంపుల్ నూతన ధర్మకర్తృత్వ మండలి చైర్మన్ గా హబ్సిగూడ కు చెందిన చింతల బాబురావు ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయన ఆలయ ప్రాంగణంలో చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందమల్ల పరమేశ్వర్ రెడ్డి తో పాటు, ఆలయ కమిటీ సభ్యులు, మాజీ సభ్యులు, ఆలయ పూజారులు, శ్రేయోభిలాషులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చింతల బాబురావు మాట్లాడుతూ కమిటీ సభ్యుల సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, తనపై ఉన్న నమ్మకంతో చైర్మన్ గా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోర్డు మెంబర్లు మర్లాడ రమాకాంత్ రెడ్డి, విపిన్ కుమార్ అగర్వాల్, ఆర్. ధర్మరాజు, ఎంబీ రాఘవేంద్ర ప్రసాద్, దోనర్లు రఘు సింగమనేని, అమరవాణి మేక తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
బుధవారం, 4 డిసెంబరు 2024

# ఉద్యమ జ్వాలను రగిలించింది శ్రీ కాంత్ చారి

## బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి



సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): తన ఆత్మార్పణం తో ప్రతి ఒక్కరిలో శ్రీకాంత చారి ఉద్యమ జ్వాలను రగిలించారని బిసి కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అన్నారు. శ్రీకాంత్ చారి ఆత్మహత్యతో నాలుగు కోట్ల ప్రజల గుండెలు రగిలి ఉద్యమాన్ని ఉవ్వెత్తున లేపిందని పేర్కొన్నారు. తెలంగాణ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి 15వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సైనిక్పురి లోని బీసీ కుల సంఘాల జేఏసీ కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి హాజరై శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులపై ప్రభుత్వం దమనకాండ అరెస్టులు చూసి శ్రీకాంత్ చారి తట్టు కోలేకపోయాడని తెలిపారు.

ఉద్వేగంతో కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో తన చావుతోనైనా ప్రభుత్వంలో చలనం తీసుకురావాలని ఆత్మహత్యకి యత్నించ్చాడని చెప్పారు. కాలిన గాయాలతో జై తెలంగాణ అంటూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెలంగాణ కోసం మళ్లీ చవడైనకైనా సిద్ధమని అన్న మాటలను గుర్తు చేసుకుంటూ దుఃఖంతో ఆవేదన వ్యక్తం చేశారు. ఎగిసిపడిన శ్రీకాంతచారి మంటల్లో బూడిద అవుతుంటే టీవీలో చూసిన నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు గుండెలు పగిలాయని, ఉద్యమానికి ఉద్రిక్తులై ప్రతి ఒక్కరిని ముందుకు నడిపి శ్రీకాంతాచారి ఉద్యమ జ్వాలా రగిలించాడని కొనియాడారు. అమరుడైన తెలంగాణ ప్రజలందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని తెలిపారు. విశ్వబ్రాహ్మణ జాతిలో తెలంగాణ కోసం అమరత్వం పొందిన శ్రీకాంత్ చారి త్యాగం మరువలేనిదన్నారు. తాటికొండ శ్రీరాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల మంది విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అమరుడు శ్రీకాంత్ చారి తల్లికి తండ్రికి ఎమ్మెల్సీ పదవి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మీడియా చైర్మన్ మేడోజు శంకరాచారి,సురేష్ గౌడ్, ప్రవీణ్, శివ, శ్రీకాంత్, నరసింహ చారి, జయలక్ష్మి, మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించిన హమీద్ పటేల్

శేరిలింగంపల్లి : డిసెంబర్ 3(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో 20, 21వ నెంబర్ వీధులలో 32 లక్షలు అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనుల తీరును మంగళవారం కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ పర్యవేక్షించారు సరైన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, త్వరిత గతిన రోడ్ల నిర్మాణ పనులను పూర్తి చెయ్యాలని కాంట్రాక్టర్ కు కార్పొరేటర్ హమీద్ పటేల్ సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ తో పాటు కాంట్రాక్టర్ చంద్రయ్య, స్థానిక సీనియర్ నాయకులు యన్. రూపారెడ్డి, షేక్ ఇమామ్, సయ్యద్ అమీనుద్దీన్, సయ్యద్ ఉస్మాన్, కొడిచర్ల రవి, ఖదీర్, సంతోష్, సంజీవ, నరేష్, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## మందకృష్ణ మాదిగ ను వ్యక్తిగతంగా విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి: ఎంఎస్ఎఫ్

సికింద్రాబాద్, డిసెంబర్ 0 3 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ను వ్యక్తిగతంగా విమర్శిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఎంఎస్ఎఫ్ నాయకులు హెచ్చరించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద మంగళవారం ఎమ్మెస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ,జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగలు హాజరై మాట్లాడారు. 30 ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసి సామాజిక న్యాయమైన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించిన యోధుడు మందకృష్ణ మాదిగను , వర్గీకరణను వ్యతిరేకించే స్వార్థపరులైన కొందరు మాల మనువాదులు వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రిజర్వేషన్ల దోపిడీకి మరిగి 58 కులాల వాటాను ఒక్క కులమే గత 30 సంవత్సరాలుగా అనుభవిస్తూ వ్యక్తిగతంగా మందకృష్ణ మాదిగ విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ విస్తృత ధర్మాసనం, ముఖ్యమంత్రులు,వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా, కుల, విద్యార్థి సంఘాలు, ప్రజాస్వామ్య వాదులందరూ వర్గీకరణకు అనుకూలంగా ఉన్న విషయం తెలిసి కూడా స్వార్థ బుద్ధితో వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి రావడం కోసమే పరేడ్ గ్రౌండ్లో మాలల సభను నిర్వహించారని అన్నారు.

మందకృష్ణ మాదిగ ను వ్యక్తిగతంగా విమర్శిస్తే జరగబోయే పరిణామాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ, సీనియర్ నాయకులు దుప్పెల్లి అనిల్ మాదిగ,సామ్రాట్ అజయ్ మాదిగ,విజయ్ మాదిగ,కొల హరీష్ మాదిగ, కూర్పటి ఆంజనేయులు మాదిగ, కనకపూడి మహేందర్ మాదిగ,రమేష్ మాదిగ, ప్రణయ్ మాదిగ, శ్రీకాంత్ మాదిగ, శాల్మీయ తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకం

### బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు

కూకట్ పల్లి : డిసెంబర్ 3(వాయిస్ టుడే): నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని బాలానగర్ ఏసీపీ హనుమంతా రావు అన్నారు. మంగళవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీలోని శ్రీ కనకదుర్గ దేవి టెంపుల్ వారు ఏర్పాటు చేసినా 15 సీసీ కెమెరాలను బాలానగర్ సీఐ నరసింహ రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ హనుమంతా రావు మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు నియంత్రిచ వచ్చున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని కలనిలో ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని, విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. యువత అసంఘిక కార్యాకలాపాలకు దూరంగా ఉండాలని, గంజాయికి అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. వారిని సక్రమమైన మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. మహిళలకు, బాలికలకు ఏమైనా ఇబ్బందులు తలేత్తితే డయల్ 100, షీటీమ్కు సంప్రదించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విధిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సుభాష్, పిసి రవీందర్, ఆలయ కమిటీ సభ్యులు మునిరాజు, బాలకృష్ణ, వెంకట్ రెడ్డి, హనుమంత్, గోపాల్ కృష్ణ, సురేందర్ పాల్గొన్నారు.

## సాగర సంగం నూతన కార్యవర్గం ఎన్నిక



కూకట్పల్లి, డిసెంబర్ 3(వాయిస్ టుడే) జగద్గిరిగుట్ట సాగర సంగం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నికున్నారు. ఈ కార్యవర్గం లో అధ్యక్షునిగా నగరాల రామకృష్ణ సాగర్, ప్రధాన కార్యదర్శిగా వేముల సుదర్శన్ సాగర్, కోశాధికారిగా భీమయ్య, స్టీరింగ్ కమిటీ చైర్మన్గా రాము సాగర్ ఎన్నికయ్యారు. మాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను నిర్వహిస్తూ సాగర సంగం అభ్యున్నతికి కృషిచేసి ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎం రాములు సాగర్, స్టీరింగ్ కమిటీ సభ్యులు, గౌరవ సలహాదారులు, ఉపాధ్యక్షులుగా, కే వెంకటేష్ సాగర్, ఎన్ చంద్రశేఖర్ సాగర్, కే రాజేష్ సాగర్, ఎం కృష్ణసాగర్, జి ఆంజనేయులు సాగర్, కెపి శివసాగర్, ఎం సుభాష్ సాగర్, సంయుక్త కార్యదర్శులు గా ఆర్ చంద్రమోహన్ సాగర్, ఎం బాలరాజు సాగర్, తదితరులు ఉన్నారు.

## ఏకధిక్ శత కోట్లతో బిజెఎంసీ అభివృద్ధి పనులు

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి



బండ్లగూడ జాగీర్, డిసెంబర్ 03,వాయిస్ టుడే : బండ్లగూడ జాగీర్ మున్సిపాల్ కార్పొరేషన్ అభివృద్ధికి ఏకధిక్ శతకోట్ల నిధులు మంజూరు అయ్యాయి. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా9 లతా ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ బిజెఎంసీ అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయించిన రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి బిజెఎంసీ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. బిజెఎంసీ అభివృద్ధికి పెద్దమత్తంలో నిధులు కేటాయించటంతో ప్రజలు, నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేందర్ రెడ్డి,కమీషనర్ శరత్ చంద్ర.డి.ఇ.ఇ. యాదయ్య, ఏ.ఈ రాజీవ్,మెప్మా సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.




## కూకట్ పల్లిలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు

కూకట్ పల్లి : డిసెంబర్ 3(వాయిస్ టుడే): తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవ సంబరాలు కూకట్పల్లి నియోజకవర్గం లో అంబరాన్నంటాయి. మంగళవారం మూసాపేట వై జంక్షన్ వద్ద కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో నాయకులు ఉత్సవాలను అంగరంగ వైభవంగా ప్రారంభించారు. రమేష్ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. అక్కడ వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా రమేష్ మాట్లాడుతూ బీజేపీ టీఆర్ఎస్ నాయకులకు, వారి పాలనపై చాలెంజ్ చేశారు. వారు ఇచ్చిన హామీలపై అమలు చేయని హామీలపై ఎక్కడైనా ఎప్పుడైనా చర్చ కు సిద్ధమన్నారు. చార్జిషీట్ వేయాల్సివస్తే ముందుగా బిజెపి టీఆర్ఎస్ పార్టీల మీదే వేయాలన్నారు ధనిక తెలంగాణ రాష్ట్రాన్ని రూ .8 లక్షల కోట్ల అప్పులపాలు చేసిన చరిత్ర కెసిఆర్ ది అన్నారు రూ 53 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వం భారతదేశంలోనే ఎక్కడా లేదన్నారు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసి చూపిస్తుందన్నారు పేద ప్రజలకు ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ మాత్రమే అండగా ఉంటుందన్నారు. నాయకులు సత్యం శ్రీరంగం శేరి సతీష్ రెడ్డి , గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,పి నాగిరెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు ,గోపిశెట్టి రాఘవేందర్,లక్ష్మయ్య , డివిజన్ అధ్యక్షులు మహిళా అధ్యక్షులు, కార్యకర్తలు, సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా కంటి వైద్య శిబిరం ఎర్పాటు

బండ్లగూడ జాగీర్, డిసెంబర్ 03,వాయిస్ టుడే :- అర్బన్ డే సందర్భంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బిజెఎంసీ మేయర్ మద్దెల లత ప్రేమ్ గౌడ్ మంగళవారం యూపీహెచ్ నందు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉదేశించి బిజెఎంసీ కమీషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు కంటి మరియు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోని డాక్టర్ల సూచనల ప్రకారం ఆరోగ్యాన్ని కాపాడుకోవలన్నారు. తదనంతరం మహిళ శక్తీ క్యాటీన్ శంకుస్థాపన చేశారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సాగర్ గౌడ్,శంకర కంటి ఆసుపత్రి వైద్యులు,మున్సిపాల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.





## స్వయంకృషి కళాశాలలో ఘనంగా ప్రపంచ వికలాంగుల దినోత్సవం

సికింద్రాబాద్, డిసెంబర్ 03 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రపంచ అంగ వైకల్య దినోత్సవం సందర్భంగా మంగళవారం రోజు స్వయంకృషి కళాశాలలో ప్రిన్సిపాల్ మంజుల కళ్యాన్ ఆధ్వర్యంలో బిఎడ్ స్పెషల్ ఎడ్యుకేషన్ అంగవైకల్య విద్యార్థులు, ఆటపాటలతో, డ్రామా మొదలగు వంటి కార్యక్రమాలు క్విజ్ పోటీలతో ప్రపంచ అంగవైకల్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సుశీల్ పాల్గొని అంగవైకల్య విద్యార్థులు ఆత్మస్వర్యంతో ముందుకు వెళ్లాలని మానసికంగా దృఢంగా తయారవ్వాలని వారికి ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని అందించారు. కార్యక్రమంలో అంగవైకల్య విద్యార్థులు, ప్రముఖులు పాల్గొన్నారు

# భాషా సాంకేతిక పరిజ్ఞాన పరిశోధనలకు పాతికేళ్లు

హైదరాబాద్: మాతృభాష మాత్రమే తెలిసిన విద్యార్థులు ఆంగ్లం, ఇతర భాషల్లో పట్టుపెంచుకునేందుకు ట్రిపుల్ఐటీ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన భాషా సాంకేతిక పరిజ్ఞాన కేంద్రం పాతికేళ్లు పూర్తి చేసుకుంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అక్షర భారతి ప్రాజెక్టుతో అనుసంధానమైంది. పాతికేళ్ల క్రితం ఈ కేంద్రంలో విధులు నిర్వహించిన ఆచార్యులు, చదువుకున్న విద్యార్థులు ట్రిపుల్ఐటీ హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన వేడుకల్లో పాల్గొన్నారని అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడేళ్లలో 50మంది ప్రవేశం పొందారన్నారు.



సులువుగా భాష నేర్చుకునేలా.. ప్రాంతీయ భాషలు మాత్రమే తెలిసిన విద్యార్థులు ఇంజినీరింగ్‌లో చేరాక భాషాపరమైన ఇబ్బందులు సులువుగా అధిగమించేలా భాషా సాంకేతిక పరిజ్ఞాన పరిశోధన కేంద్రం వారికి సులువుగా ఇతర భాషలు నేర్పిస్తోంది. ట్రిపుల్ఐటీ హైదరాబాద్‌లోనే కాకుండా విద్యార్థులు ఇతర భాషలు నేర్చుకునేందుకు, పరిశోధనలు నిర్వహించేందుకు ఇఫ్లూ, ఉస్మానియా, కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లోనూ అవకాశాలున్నాయని భాషా సాంకేతిక పరిజ్ఞాన పరిశోధన కేంద్రం ఆచార్యులు రాజీవ్ సంగల్ తెలిపారు.

మరింత సులభంగా ఇతర భాషలు నేర్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'భాషిణి' ప్రాజెక్టుతో కలిసి పనిచేస్తోంది. దీంతోపాటు 'హిమాంగీ'(హిందుస్థానీ మాషిణి అనువాద్ టెక్నాలజీ)తో అనుసంధానమైంది. ఒక్కసారి టైప్ చేస్తే ఇంగ్లిష్ నుంచి వివిధ భాషలు ఏకకాలంలో కనిపించేలా సాఫ్ట్‌వేర్‌ను పరిశోధకులు రూపొందించారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి
### నర్సింగోజు నరేష్ కుమార్




వాయిస్ టుడే న్యూస్, 03 డిసెంబర్ బోడుప్పల్ : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన కాసోజు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా తెలంగాణ న్యాయవాదుల జేఏసీ తరపున నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బిజెపి లీగల్ సెల్ రాష్ట్ర సభ్యుడు నర్సింగోజు నరేష్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడానికి మొదటి పునాది శ్రీకాంత్ చారి అని వారి కుటుంబాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు చేసిన ఉద్యమకారులను గుర్తించి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరాడు. ఈ కార్యక్రమంలో పీఠం ప్రదీప్ కుమార్, రంగారెడ్డి జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు బోరంపేట వంశీకృష్ణ, చుంచు బాల్ రెడ్డి, శాగంటి రవి, ప్రశాంత్ పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరులను మరువం
### తెలంగాణ కోసం నిరంతరం కొట్లాడుతాం: మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: అమరుల త్యాగంతోనే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని తెలంగాణ అమరవీరులను మరువం అని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మంగళవారం మలిదశ తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో అమరుడైన కాసోజు శ్రీకాంతా చారి వర్ధంతి కార్యక్రమాన్ని బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ శ్రీకాంతా చారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి జోహార్ శ్రీకాంతా చారి అని నినాదాలు చేశారు. అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అమరుల కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ అమరవీరుల ఆకాంక్షల మేరకే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలన సాగించారని అన్నారు. స్వరాష్ట్రం నుంచి బంగారు తెలంగాణ సకారం వరకు తెలంగాణ అమరవీరులే స్ఫూర్తి అని కొనియాడారు. అమరవీరుల త్యాగాలను తెలంగాణ సమాజం, బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నడూ మరవరని తెలిపారు. తెలంగాణ కోసం నిరంతరం కొట్లాడుతామని, తెలంగాణ సమాజ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామని దాస్యం వినయ్ భాస్కర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, జోరిక రమేష్, సీనియర్ నాయకులు సుంచు కృష్ణ, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, సదాంత్, కోటేశ్వర్ రావు, నాయకులు రమేష్, రామ్మూర్తి, బరిగెల వినయ్, అఫ్జల్, మహేష్, పాతిమా చారి, జానకీ రాములు, కొండ్ర శంకర్, మహిమూద్, ప్రభాకర్, మూటిక రాజు యాదవ్, జితేందర్, రాజు, గౌస్ ఖాన్, రాజశేఖర్, జ్యోతి, దేవి, పావని, సునిత, లత, విద్యార్థి నాయకులు కంజర్ల మనోజ్ కుమార్, కలకోట్ల సుమన్, ఆరూరి రంజిత్, బైరపాక ప్రశాంత్, గండ్ర కోట రాకేష్ యాద్, నరేందర్, పిల్లల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణలో బైండ్ల కులానికి న్యాయం చెయ్యాలి
### హైదరాబాద్ వి ఆర్ కె భవన్ లో ఏకసభ్య కమిషన్ కు వినతి పత్రం అందజేత
### బైండ్ల భవానియా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏదుల్ల గౌరీశంకర్

వాయిస్ మహబూబ్ నగర్ జిల్లా డిసెంబర్ 3: హైదరాబాద్‌బీ సుప్రీం కోర్ట్ తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్ నియమించింది. ఈ సందర్భంగా ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీమ్ అక్తర్ ని కలిసి బైండ్ల కులాన్ని సామజికంగా, ఆర్థికంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి మరియు రాజకీయంగా వెనుకబడిన కులంగా గుర్తించాలని రాష్ట్ర కమిటీ సభ్యులతో కలసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కమిషన్ తో మాట్లాడుతూ 2011 జనాభా గణంకాల ప్రకారం కేవలం 19000 వేల జనాభా మాత్రమే బైండ్ల కులాన్ని చూపించారాని అవి తప్పుడు లెక్కలుగా పరిగణించి, ప్రస్తుతం జరుగుతున్న సర్వే ప్రకారం బైండ్ల జనాభాను పరిగణలోకి తీసుకొని సుమారు 6 లక్షల పైచిలుకు జనాభా కలిగిన బైండ్ల కులానికి న్యాయం చేయాలని భవానియా సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏదుల్ల గౌరీశంకర్ అన్నారు బైండ్ల పూజారులు గ్రామదేవతల పండుగలు చేసుకుంటూ జీవనం సాగిస్తారని తెలియయజేస్తూ కమిషన్ ముందు జమిడీక మరియు సుతి వాయిద్యాలతో బైండ్ల పూజారులైన రాష్ట్ర ఉపాధ్యక్షులు పులి యాదగిరి, ఏర్పుల ఎల్లయ్య, చిన్నపాక శంకర్, చేత కళా ప్రదర్శన నిర్వహించారు. కమిషన్ ఆ కళా ప్రదర్శనను నిశితంగా పరిశీలించి వీడియో రికార్డు చేసుకొని ప్రభుత్వ నివేదికలో పొందుపరుస్తామని సుమారు గంటకు పైగా కమిషన్ ముందు రాష్ట్ర కమిటీ బైండ్ల కులం వెనుకబాటుతనం గురించి చర్చించారు. గ్రామాలలో గ్రామదేవతల పూజారులు బైండ్ల, పంబాల, కొలుపుల ద్యావతి, అసాదుల మరియు పోతారాజులను ఎస్సీ ఎ జాబితాలో చేర్చి 7% శాతం తగ్గకుండా రిజర్వేషన్ కల్పించాలని కమిషన్ ముందు విజ్ఞప్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఏర్పుల భాస్కర్, రాష్ట్ర ముఖ్య సలహాదారులు చిట్టంపల్లి శ్రీనివాస రావు, రాష్ట్ర కోశాధికారి ముప్పాళ్ల సుధాకర్, ఇతర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## 7న ఆటోల బంద్ యథాతథం



హిమాయత్‌నగర్: ముందు ప్రకటించినట్లుగానే ఈనెల 7న ఆటో బంద్ యథాతథంగా నిర్వహిస్తామని తెలంగాణ ఆటో, క్యాబ్స్ డ్రైవర్స్ సంఘాల జేఏసీ కన్వీనర్ (ఏఐటీయూసీ) బి.వెంకటేశం స్పష్టంచేశారు. ఈ నెల 6న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చర్చలకు ఆహ్వానించారని, ఆ తరువాతే భవిష్యత్తు కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. మంగళవారం హైదరాబాద్, హిమాయత్‌నగర్, సత్యనారాయణరెడ్డి భవన్‌లో విలేకరుల సమావేశంలో జేఏసీ నేతలు వి.మారయ్య(బీఆర్‌టీయూ), వి.ప్రవీణ్(టీయూసీఐ), ఎ.సత్తిరెడ్డి(టీఏడీఎస్), ఎంఎ. సలీమ్(యూటీఏడీడబ్ల్యూఏ), ఒమర్‌ఖాన్, ఎం.కృష్ణ(ఏఐటీయూసీ)లతో కలసి వెంకటేశం మాట్లాడుతూ.. దీర్ఘకాలికంగా ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కారం కావడంలేదని ఈనెల 7న రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చామన్నారు. మంగళవారం ఆందోళనలో భాగంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలసి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలవడం జరిగిందన్నారు.




## 3వ రోజు బోడుప్పల్‌లో పజాపాలన కార్యక్రమం
### మేయర్ తోటకూర అజయ్ యాదవ్

వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 03 బోడుప్పల్ : ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలమేరకు డిసెంబర్ 1 నుండి 9వ తేదీ వరకు ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనా విజయోత్సవ లో భాగంగా ఈరోజు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యలయంలో శంకర కంటి ఆసుపత్రి, మెప్మా, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్స్ వారు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం, %టాఎ+% మహిళా స్టాల్స్ మరియు అభయ మల్టీ స్పెషాలిటీ ట్రస్ట్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభించి అనంతరం జరిగిన పాఠశాల విద్యార్థుల తో ర్యాలీలో పాల్గొన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, కమీషనర్, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు మరియు సిబ్బంది, పాల్గొనడం జరిగింది.



## అసైన్డ్ భూముల్లో అక్రమ నిర్మాణాల కూల్చివేత
### అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు: తహసీల్దార్ హసీనా



వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 03 మేడిపల్లి : అసైన్డ్ భూముల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝులిపించారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్వేనెంబర్ 63/26 to 38. పెద్దకాంచే లో కొందరు అక్రమార్కులు అక్రమంగా అక్రమ షెడ్లు, అక్రమ పార్కింగ్ బేస్మెంట్లు నిర్మించడం జరిగింది. మేడిపల్లి తహసీల్దార్ ఆదేశానుసారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాకేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, మున్సిపల్ అధికారులుకు ఫిర్యాదులు రావడంతో జేసీబీతో కూల్చివేశారు. ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో ఎవరైనా ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపడితే రెవెన్యూ చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామని మేడిపల్లి తహసీల్దార్ హసీనా హెచ్చరించారు.

## కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలి
### బీజేవైఎం మేడ్చల్ రూరల్ అధ్యక్షులు పవన్ రెడ్డి



వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 03 ఘట్కేసర్ : మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ నారాయణ జూనియర్ కళాశాలలో 16 ఏళ్ల బాలుడు తనుష్ కాలేజీ యాజమాన్యం వేధింపులు భరించలేక సూసైడ్ చేసుకొని మరణించడం జరిగింది. ఈ విషయం వెలుగులోకి రావడంతో జిల్లా బీజేవైఎం అధ్యక్షులు పవన్ రెడ్డి మరియు బీజేవైఎం నాయకులు భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. విషయం తెలుసుకోని సంఘటన స్థలానికి విచ్చేసిన మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎంతోమంది విద్యార్థుల ప్రాణాలు బలి తీసుకుంటున్న నారాయణ యాజమాన్యంపై కఠినమైన చర్యల తీసుకోవాలని కాలేజీలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు...విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద లక్షల్లో ఫీజులు దండుకుంటూ వారి చావుకి కారణం అవుతున్న కార్పొరేట్ కళాశాల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గత కొన్ని సంవత్సరాలుగా బీజేవైఎం పోరాటం చేస్తున్న కార్పొరేట్ కళాశాల యాజమాన్యం వేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు... విద్యార్థుల బంగారు భవిష్యత్తును పాడు చేస్తూ వారి చావుకి కారణమైన కార్పొరేట్ కళాశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పి మరోసారి బీజేవైఎం డిమాండ్ చేస్తుంది అని అన్నారు.

## పిర్జాదిగూడలో ప్రజాపాలన విజయోత్సవం
### మేయర్ అమర్ సింగ్

వాయిస్ టుడే న్యూస్, డిసెంబర్ 03 మేడిపల్లి : పీర్జాదిగూడ నగరపాలక సంస్థ ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా పీర్జాదిగూడ యూపీహెచ్. సి మరియు మేడిపల్లి యూపీహెచ్. సి (అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్) నందు పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేయర్ అమర్ సింగ్ హాజరై ప్రసంగించారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు, వారికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించడానికి ఉద్దేశించబడిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్,కమిషనర్ కార్పొరేటర్లు,కో ఆప్షన్ సభ్యులు,కార్యకర్తలు, పారిశుధ్య కార్మికుల మరియు ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొన్నారు.



# అభివృద్ధి ఏడాదిలో చేసి చూపుతున్నాం

## సమిష్టి కృషి ఫలితమే ప్రజా పాలన విజయోత్సవాలు

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: గడిచిన ఏడాది కాలంలో అటు రాష్ట్రంలో, ఇటు హనుమకొండ జిల్లాలో వచ్చిన అభివృద్ధి మార్పును ప్రజలు గమనించాలని.. పదేళ్లలుగా చేయలేని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాది విజయవంతంగా అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని మందించిన క్రమంలో తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాల సంబరాలు భాగంగా మంగళవారం అర్బన్ డే సందర్భంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని కాకతీయ మెడికల్ కాలేజీ ప్రాంగణం నుంచి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వరకు నిర్వహించిన 2కే రన్ జెండాను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. %ఖవీజ% నుంచి %+ఔవీజ% కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి మున్సిపల్ కార్యాలయంలోని ఇండోర్ స్టేడియంలో బల్దియ కార్మికులకు



హెల్త్ కిట్ లను మరియు చలికాల రక్షణ దుస్తువులను పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా హనుమకొండ చౌరస్తలో ఇచ్చిన హామీ మేరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్ అమలు, మాస్టర్ ప్లాన్ కి నిధులను కేటాయించి ప్రజా ప్రభుత్వం యొక్క చిత్త శుద్ధిని చాటుకున్నారని పేర్కొన్నారు. ఏడాది కాలంలో ప్రజా ప్రతినిధుల ప్రోత్సహం, అధికారుల సమిష్టి సహకారంతో జరిగిందని ఎమ్మెల్యే నాయిని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తనాజీ వాకడే, కార్పొరేటర్లు దేవరకొండ విజయ లక్ష్మీ సురేందర్, మామిండ్ల రాజు, స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### జంక్షన్ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా పాలన విజయోత్సవాలలో వేడుకల్లో భాగంగా హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బాలసముద్రంలో 23.50లక్షల రూపాయలతో నిర్మించిన ఈఫిల్ టవర్ మరియు కాజిపేట జంక్షన్ వద్ద 28లక్షలతో జంక్షన్ సుందరికరణ పనులను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, కార్పొరేటర్లు సయ్యద్ విజయశ్రీ రజాలీ, సంకు నర్సింగరావు, జక్కుల రవీందర్ యాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

### సనాతన ధర్మాన్ని బోధించిన తొగుట పీఠాదిపతి

కరీంనగర్ డిసెంబర్ 03(వాయిస్ టుడే)తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో గల శ్రీ సీతారామాంజనేయ సహిత గంగాభవాని శంకర దేవాలయంలో ఆలయం లో ప్రధాన అర్చకులు ఉరుమడ్ల కిరణ్ శర్మ ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గురుమదనానంద సరస్వతి తొగుట పీఠాధిశ్వరులు శ్రీశ్రీశ్రీ మాధవనంద సరస్వతి స్వామి వారు హాజరై భక్తులను, వ్రతం చేసుకునే జంటలను ఆశీర్వదించారు. పాపాలు చేయవద్దని, తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని.. గౌరవించాలని సూచించారు. నిత్యం దైవాన్ని ఆరాధించాలని, దైవమే భక్తులకు కావలసింది అందజేస్తారని వివరిస్తూ సనాతన ధర్మ విశిష్టతను తెలిపారు. అనంతరం ఫల, పుష్ప,తీర్థ, ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పూజలో పాల్గొన్న దంపతులకు బీజేపీ మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరచారి దంపతులు నూతన వస్త్రాలను బహుకరించారు. సనాతన ధర్మాన్ని పాటించాలని, సమాజం భాగుండాలని కోరుతూ పూజలు ఎక్కువగా చేయాలని భక్తులను కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, భక్తులు,సేవా సమితి ప్రతినిధులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## కళాభారతిలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

### ఆధునీకరించిన సందర్భంగా ప్రదర్శనలు

### హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్

కరీంనగర్ డిసెంబర్ 03(వాయిస్ టుడే)సరికొత్త హంగులతో కొత్త రూపు సంతరించుకున్న కళాభారతి ప్రారంభోత్సవం సందర్భంగా మంగళవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, రైతే రాజు నాటక ప్రదర్శన అలరించాయి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రత్యేక చొరవతో మూతపడిన కళాభారతిని ఆధునీకరించారు. మంగళవారం ఉదయం ప్రారంభోత్సవం జరగగా సాయంత్రం వేళ సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. రైతే రాజు నాటక ప్రదర్శన అందరినీ ఆలోచించేలా చేసింది. అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, అడిషనల్ కమిషనర్ స్వరూపారాణి, కళాకారులు రొడ్డ యాదగిరి, కృపాదానం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## "అల్ఫోర్స్" అధ్యాపకురాలికి డాక్టరేట్



కరీంనగర్ డిసెంబర్ 03(వాయిస్ టుడే)స్థానిక కరీంనగర్ అల్ఫోర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాథమెటికల్ సైన్సెస్ లో ప్రిన్సిపాల్ విధులు నిర్వహిస్తున్న బాలసాని శ్రీనిత, మొయినాబాద్ మండల పరిధిలోని హిమయత్ నగర్ గ్రామ సమీపాన గల చైతన్య డిమ్ టూ బీ యూనివర్సిటి కళాశాలలో గణితశాస్త్ర విభాగములో కంప్యూటేషనల్ ట్రీట్మెంట్ మరియు డైనమిక్స్ ఆఫ్ హీట్ అండ్ మాస్ ట్రాన్స్ఫర్ ఇన్ మైక్రోపోలార్ ఫ్లూయిడ్ ఫ్లో అనే అంశంపై ఆచార్య సుందర్రాం, ఎండీ. శంషోద్దీన్ల పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించారు. దీనికి డాక్టరేట్ ను చీఫ్ అడ్మినిస్ట్రేట్ అధికారిణి సాత్వికరెడ్డి అందజేసారు. దీనిని పురష్కరించుకొని అల్ఫోర్స్ అభినందన సభ ఏర్పాటు చేయడమైనది. శ్రీనిత అల్ఫోర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాథమెటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ విధులు నిర్వహిస్తూ కూడ డాక్టరేట్ సాధించడం కొరకు అహర్నిషలు కృషి చేసి డాక్టరేట్ సాధించిన బాలసాని శ్రీనితను నేను ప్రత్యేకంగా అభినందిస్తూన్నాను. వారు ఇంక జీవితంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని మన. స్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో అల్ఫోర్స్ లో పనిచేసే అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గోన్నారు.

## రాజకీయంగా ఎదుగుదల ఓర్వలేక నరేందర్ రెడ్డిపై దుష్ప్రచారం

### సమాచార హక్కు విజ్ఞాన సమితి రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్

కరీంనగర్ డిసెంబర్ 03(వాయిస్ టుడే)రాజకీయంగా ఎదుగుదల ఓర్వలేక నరేందర్ రెడ్డి పై దుష్ప్రచారం చేస్తున్నారని సమాచార హక్కు విజ్ఞాన సమితి రాష్ట్ర అధ్యక్షులు దొగ్గలి శ్రీధర్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీకు అన్యాయం మాకు న్యాయం. విద్యార్థుల తల్లిదండ్రుల ఇష్టపూర్వకంగానే హాజరయ్యారు. ఊరికే బురద చల్లడం మానేసి, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆలోచిస్తే మంచిది అని హేతవు కాదు అన్నారు. ఆల్ఫర్స్ విద్యాసంస్థల చైర్మన్ పైన పని కట్టుకొని కొందరు వ్యక్తులు దుష్ప్రచారణ చేస్తున్నారని, వారు ఎదగడాన్ని చూసి ఓర్వలేక చేస్తున్నారని, విద్యార్థి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నిరుద్యోగ సమస్యలు, వారు పడుతున్న కష్టాలను చూసి సేవా దృక్పథంతో ముందుకు వస్తున్నటువంటి నరేంద్రుడిపై చేసినటువంటి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని వారన్నారు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల చెలగాటం ఆడటమె కాకుండా స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ఇవ్వకుండా మండుటెండలో మంత్రులు వస్తున్న సమయంలో విద్యార్థులతో పువ్వులు జల్లించుకుంటూ, నృత్యాలు చేపిస్తూ తాగడానికి కూడా మంచినీళ్లు ఇవ్వకుండా ఎండలో నిలబెట్టారు.. అప్పుడు ఎటు పోయింది ఈ గొంతు అని వారు నిలదీశారు, కొందరు రాజకీయ నాయకులతో సంబంధం ఉన్న వ్యక్తులు మంత్రుల మెప్పు పొందేటందుకు స్కూల్ సమయంలో విద్యార్థులను తీసుకువచ్చి ప్లాకార్డులు ఇచ్చి మంత్రులు వచ్చేవరకు ఎండలో నిలబెట్టేవారు. కదా మరి అప్పుడు ఎటు పోయింది విద్యార్థుల భవిష్యత్తు ఇలాంటి ఆరోపణలు మానుకొని బురదల ప్రయత్నాన్ని విరమించుకోవాలని వారు సూచించారు.

# చొప్పదండి నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదమే ఎమ్మెల్యే పదవి

**ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నాను**

**నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నాను**

**చొప్పదండి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం**

**సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దేశానికే రోల్ మోడల్గా తెలంగాణ రాష్ట్రం**

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



గంగాధర, వాయిస్ టుడే, డిసెంబర్ 04: చొప్పదండి నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా విజయం సాధించాను అని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఎన్నికల్లో గెలిచి సంవత్సరం పూర్తయిన సందర్భంగా చొప్పదండి నియోజక వర్గం గంగాధర మండలంలోని ఎంఎల్ఏ క్యాంప్ ఆఫీసులో ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ముందుకు సాగుతున్నాము అన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని ఆరు మండలాలకు సాగునీరు అందించడానికి ఏర్పాటు చేయనున్న ఓటీలకు గతంలో ఉన్న ఇద్దరు ఎమ్మెల్యేలు రెండుసార్లు ప్రారంభించి పనులను అసంపూర్తిగా వదిలేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సాగునీటి రంగంపై ప్రత్యేక దృష్టి సారించాము. సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా ఓటీల నిర్మాణం ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయి. వరదకాలవపై ఓటీల నిర్మాణం పూర్తయితే చొప్పదండి నియోజకవర్గం లోని 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది. చొప్పదండి నియోజకవర్గం లో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను త్వరలోనే ప్రారంభిస్తాము అన్నారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలతో వెళ్లే వారికి అవసరమైన ట్రైనింగ్ ఇవ్వడానికి చొప్పదండి నియోజకవర్గంలో అడ్వాన్సుడ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డికి వివరించగా ఒప్పుకున్నారు. చొప్పదండి నియోజకవర్గం లో త్వరలోనే డిగ్రీ కళాశాలను ప్రారంభిస్తాము అన్నారు. గత పాలకులు రామడుగు బ్రిడ్జిని అసంపూర్తిగా వదిలేయడంతో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. భూములు కోల్పోయిన రైతులను ఒప్పించి బ్రిడ్జి పనులను పూర్తి చేసి రాకపోకలను పునరుద్ధరించాము. నష్టపోయిన రైతులకు పరిహారం అందజేయడానికి ఏర్పాట్లు చేశాము. చొప్పదండి నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా తయారయింది. రోడ్లను పునరుద్ధరించడానికి నిధులను మంజూరు చేయించాము. చొప్పదండి మండల కేంద్రం నుండి రామడుగు మండల కేంద్రం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేశాము. పూడూర్ నుండి కొడిమ్యాల, రోడ్డు పనులను పునరుద్ధరించాం. రాజకీయ పార్టీలకతీతంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంపీ నిధులతో మల్యాల నుండి కాచారం వరకురోడ్డు పనులకు శంకుస్థాపన చేశాము. గర్శకుర్తి నుండి కాసారం వరకు రోడ్డు నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఆర్నకొండ నుండి మల్యాల వరకు, చిట్యాల పల్లి, కోట్ల నరసింహులపల్లి, ముప్పిడి నరసయ్య పల్లి, కిష్టాపూర్, కోనాపూర్, మల్యాల నుండి గుడిపేట వరకు పనులు పూర్తి చేస్తాము. తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం నడుస్తోంది. చొప్పదండి నియోజకవర్గం లోని రైతాంగానికి 250 కోట్ల రుణమాఫీ జరిగింది. సాంకేతిక కారణాలు ఉంటే తప్ప ప్రతి రైతుకు రుణమాఫీ వర్తించింది. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. మహాలక్ష్మి పథకంతో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించింది. గత టిఆర్ఎస్ పాలనలో వెయ్యి రూపాయలకు పెంచిన సిలిండర్ ధరను తగ్గించి 500 కే ఇస్తోంది. అర్హులైన ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ప్రభుత్వం అందజేస్తుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తోంది. చొప్పదండి శాసన సభ్యునిగా విజయం సాధించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు.



## పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా నాయకుడిలా కాదు సేవకుడినై వస్తున్న

### - ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు

కరీంనగర్ డిసెంబర్ 03(వాయిస్ టుడే)మలి దశ తొలి అమరులు శ్రీకాంత చారి కానిస్టేబుల్ క్రిష్టయ్యలకు అమరవీరుల స్తూపం వద్దకు వెళ్లి ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు నివాళులర్పించారు. అనంతరం 1000 బైకులు 200 కార్లతో కరీంనగర్ లో భారీ ర్యాలీ తీసారు. అనంతరం కొండగట్టుకు వెళ్ళి ఆంజనేయ స్వామి దర్శనం చేసుకుని పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. వేములవాడ ప్రయివేట్ పాఠశాలల యాజమాన్య మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళన సమావేశనికి ముఖ్య అతిధిగా హాజరై మద్దతు కోరిన ఇండిపెండెంట్ ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ... ప్రైవేట్ స్కూల్లో యాజమాన్యాలతో సమావేశమై ప్రైవేట్ విద్యాసంస్థల సంరక్షణ చట్టానికి కృషి చేస్తానన్నారు. 22 ఏళ్లుగా ట్రస్మా సంఘాన్ని స్థాపించి ఉమ్మడి మెదక్, నిజామాబాదు, ఆదిలాబాద్, కరీంనగర్ లో ఉన్న దాదాపు 272 మండలాలు తిరిగి అక్కడున్న సమస్యలను తెలుసుకున్న అన్నారు. ప్రజా సమస్యలు తెలిసినవాడిగా పట్టభద్ర సమస్యలపై అవగాహన ఉన్నవాడిగా ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. పట్టభద్రుల శ్రేయస్సే లక్ష్యంగా నాయకుడిలా కాదు సేవకుడినై వస్తున్నా అన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ఇన్సూరెన్స్ మంజూరు కై కృషి చేస్తానన్నారు. జాబ్ క్యాలెండర్ అమలుకై కృషి చేస్తానన్నారు. ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కాక చాలా కాలేజీలో మూతపడే స్థితిలో ఉన్నాయని ఫిజ్ రియంబర్స్మెంట్ విడుదలకు కృషి చేస్తానన్నారు. వేలకోట్ల సంపాదనకో లేక సంపాదించింది కాపాడడానికి రావట్లేదని ప్రజా శ్రేయస్సు కొరకు పట్టభద్రుల సేవ కొరకు వస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమం లో వేములవాడ వివిధ మండలలోని 1000మంది పాఠశాలల యాజమానులు ఉపాధ్యాయు లు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా ట్రస్మా అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ గౌడ్ రాజన్న సిరిసిల్ల జిల్లా తస్మా ట్రెజరీ మండల చిరంజీవి, రవిచంద్రరావు నరాల దేవేందర్, బిక్కుర్తి అరుణాద్రి, సన్నిధి వెంకటకృష్ణ, అనంత రెడ్డి, పర్శరాములు, దాసరి శ్రీనివాస్, మనోజ్,చందు ప్రసాద్,పండుగ రమేష్ లు పాల్గొన్నారు.

## ఆపన్నులకు అండగా నిలవాలి



తొర్రూరు, డిసెంబర్ 3 వాయిస్ టుడే : ఆపన్నులకు అండగా నిలవాలని సీనియర్ ఫార్మసిస్ట్ పారుపల్లి మహేశ్వర్ అన్నారు.పారుపల్లి అప్పయ్య వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుమారుడు సీనియర్ ఫార్మసిస్ట్ మహేశ్వర్ మంగళవారం డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ నగర్ లో స్థానికులు కుంట కొమ్ము పెద్ద సోమయ్య, మంగళపల్లి వెంకటమ్మల దశదిన కర్మ సందర్భంగా బాధిత కుటుంబాలకు 50 కిలోల చొప్పున సన్న బియ్యం అందజేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవలోనే తృప్తి ఉంటుందని, మానవసేవయే మాధవసేవ అని తెలిపారు. ఎన్ని ఏళ్ళు బతికామన్నది ముఖ్యం కాదని ఎంతమంది హృదయాల్లో స్థానం సంపాదించామన్నది ముఖ్యమని పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు స్థానికులు చేయుత అందించాలని కోరారు.

# రోడ్డు నిర్మాణ పనుల కోసం ఆర్ అండ్ బి కార్యాలయాన్ని ముట్టడించిన బిజెపి

**10 గ్రామాలకు ఉపయోగపడే రోడ్డుపై ఎందుకింత నిర్లక్ష్యం**

**రహదారి పనులు వెంటనే పూర్తి చేయాలి**

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్**



కరీంనగర్ డిసెంబర్ 03(వాయిస్ టుడే)కొత్తపల్లి హవేలీ నుండి వయ షా నగర్ మీదుగా గంగాధర మండల కేంద్రం వరకు దాదాపు 10 గ్రామాలకు ఉపయోగపడే రోడ్డు నిర్మాణ పనుల పట్ల కాంట్రాక్టర్, అధికారులు ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ ప్రశ్నించారు. రామడుగు మండలం లోని రోడ్డు నిర్మాణ పనులు సత్వరం పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ రామడుగు బీజేపీ మండల శాఖ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్లోని ఆర్ అండ్ బి ఎస్ . ఈ కార్యాలయ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ముట్టడి సందర్భంగా పోలీసులు భారీగా మోహరించి బిజెపి శ్రేణులు ఎస్.ఈ కార్యాలయంలోకి వెళ్లకుండా ప్రధాన గేటును మూసివేశారు. దీంతో బిజెపి నాయకులు కార్యకర్తలు గేటు ఎదుటనే బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ షానగర్ నుండి మోతె,కొరటపెల్లి మీదుగా కొత్తపెల్లి వరకు పిడబ్ల్యుడి రోడ్డు నిర్మాణం కోసం గత మూడు సంవత్సరాల క్రితం 2.14 కోట్ల, తదనంతరం మరో 70 రూపాయలు మంజూరు అయిన ఇంతవరకు నిర్మాణ పనులు పూర్తి చేయలేదన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణ పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని, దీంతో ఆయా ప్రాంతాల మీదుగా ప్రయాణాలు కొనసాగించే ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. , ముఖ్యంగా ఉన్న రోడ్డున తవ్వి గుంతల మయం చేసి, కంకర కుప్పలు ఇష్టం ఉన్నట్టు పోయడంతో వాహనదారులు , ప్రయాణికులు ప్రమాదాల బారిన పడ్డారన్నారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్ల జరుగుతున్న ప్రమాదాలకు బాధ్యత ఎవరిదన్నారు...?ప్రమాద బాధితులకు ఎవరు భరోసా కల్పిస్తారని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో ప్రమాదాల గురైన బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలని, బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయడానికి అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని కోరుతూ ఆర్ అండ్ బి ఈ.ఈ కి బిజెపి శ్రేణులు వినతి పత్రం సమర్పించగా ఆయన వెంటనే స్పందించి బుధవారం నుండి పనులు ప్రారంభించడానికి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు . ఇట్టి కార్యక్రమంలో రామడుగు శాఖ బిజెపి మండల అధ్యక్షుడు కరుణాకర్, జిల్లా కార్యదర్శి ఉప్పు రాంకిషన్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మోడీ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శిలు పోచంపెల్లి నరేష్,పురేళ్ల శ్రీకాంత్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వేముండ్ల కుమార్, శ్రీనివాస్ , ఉప్పు తిరుపతి, మేకల లక్ష్మణ్, కనకయ్య, రవీందర్ మండల ఐటి సెల్ కన్వీనర్ మాడిశెట్టి జయంత్,బూత్ కమిటీ అధ్యక్షులు కదారి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, వేముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 03: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నగరంలోని కాకతీయ మెడికల్ కాలేజీ లోని ఎన్ఆర్ఐ ఆడిటోరియం హాల్ లో మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ డా.సత్య శారద ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి రాజమణి అధ్యక్షతన దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్పిడబ్ల్యుడి జిల్లా కమిటీ సభ్యులు అంబటి రాజేందర్, బండి చక్రపాణి, నర్సక్క, రవీందర్, వీరన్న మాట్లాడుతూ జిల్లాకు ఒక వికలాంగుల భవనం ను నిర్మించాలని, వికలాంగుల పెన్షన్ ను వెంటనే 6000 లకు పెంచాలనీ, వికలాంగుల శాఖను వెంటనే వేరు చేయాలని, ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, సదరం స్లాట్లలో ఉన్న సమస్యలను, బస్ పాస్ మరియు ట్రైన్ పాసులలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలనీ, వికలాంగుల రోస్టర్ పాయింట్ ను 10 లోపు మార్చాలని, 2016 వికలాంగుల చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్లలో వికలాంగులకు 5% కేటాయిస్తూ, గ్రౌండ్ ఫ్లోర్ లోనే ఇవ్వాలని, నిరుద్యోగ వికలాంగులకు సబ్సిడీ రుణాలను 10 లక్షల వరకు ఇవ్వాలనీ, త్రిచక్ర వాహనాలను చదువుతో సంబంధం లేకుండా అర్హులైన అందరికీ ఇవ్వాలని, టు వీలర్ మరియు ఫోర్ వీలర్ బండ్లను నడపగల అర్హులైన వికలాంగులకు డ్రైవింగ్ లైసెన్సులు ఇవ్వాలని, ప్రైవేటు



రంగాలలో మరియు అన్ని టెండర్లలో మరియు వైన్స్ షాపు టెండర్లలో కూడా వికలాంగులకు 5% రిజర్వేషన్ ప్రకారంగా ఇవ్వాలని, వివాహ ప్రోత్సాహక బహుమతిని 2 లక్షలకు పెంచాలని, ఇద్దరు వికలాంగులు పెళ్లి చేసుకుంటే ఇద్దరికీ ఈ స్కీమ్ వర్తింప చేయాలని, ఆర్టీసీ మరియు పోలీస్ శాఖలలో కూర్చొని చేసే ఉద్యోగాలలో దివ్యాంగులకు అవకాశం కల్పించాలని, రాజకీయ రంగాలలో మరియు ఇందిరమ్మ కమిటీలలో వికలాంగులకు అవకాశం కల్పించాలని కోరడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివ్యంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన దివ్యాంగుల పాటల పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులు అందజేయడం జరిగింది. అనంతరము వికలాంగులకు అండగా ఉండి వారికి సమస్యలు వచ్చినప్పుడు సహాయ సహకారాలు అందిస్తున్న ఆర్పిడబ్ల్యుడి జిల్లా కమిటీ సభ్యులను కూడా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, డిఆర్ఓ విజయలక్ష్మి, డి ఆర్ డి ఏ కౌసల్య, ఎంజీఎం సూపరింటెండెంట్ కిషోర్, కేఎంసీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ రామ్ కుమార్ రెడ్డి, డీఎస్ఓ కిష్టయ్య, ఏపీఆర్ఓ ప్రేమలత మరియు నర్సంపేట మెడికల్ ఆఫీసర్ నరసింహ స్వామి మరియు సిడిపిఓ లు, ఏసిడిపిఓ లు మరియు డిడబ్ల్యుఓ కార్యాలయ సిబ్బంది అరుణ, హేమలత, అనిరుద్, మరియు ఆర్పిడబ్ల్యుడి జిల్లా కమిటీ సభ్యులు అంబటి రాజేందర్, బండి చక్రపాణి, గై సతీష్, భరత్, సునీత, నరసమ్మ, వీరన్న, రాజు, రవీందర్ రావు, రవీందర్ హాజరైనారు.దాదాపు 500 మంది దివ్యాంగులు పాల్గొన్నారు.



## క్రీడలతో మానసికోల్లాసం...

**జిల్లా ఇంటర్ విద్యాధికారి డా. శ్రీధర్**

**-ఏవీవీ కళాశాలలో ప్రజాపాలన విజయోత్సవాలు.**

వరంగల్ (వాయిస్ టుడే ) డిసెంబర్ 03: ఏవీవీ జూనియర్ కళాశాలలో ప్రజాపాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిన షెడ్యూల్ ప్రకారం అన్ని ప్రభుత్వ, ప్రభుత్వరంగ, ప్రైవేట్ కళాశాలల్లో పలు క్రీడాంశాలపై పోటీలు నిర్వహించి ప్రజాపాలనా సంబరాలు జరుపుకున్నారు. మంగళవారం నాడు ఘనంగా జరిగిన

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి డా.శ్రీధర్ సుమన్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంచారు. వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడాపోటీలను అయన ప్రారంభించారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తూ పిల్లలు ఆటపాటలతో పాటు పలు క్రీడా కార్యక్రమాల్లో పాల్గొనాలని, సెల్ ఫోన్ లో ఆటలు ఆడి గెలవడం కన్నా, భౌతికంగా ఆటలాడితే శారీరిక ధృఢత్వంతో పాటు మంచి ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించవచ్చుని అన్నారు. ఆటపాటలతో పాటు విద్యార్థుల్లో మానసిక స్థర్యాన్ని పెంపొందించడానికి టెలీ మానస్, ఆంటీ డ్రగ్స్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధ్యాపక బృందాన్ని అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భుజంగరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ మరియు సైకాలజిస్ట్ డాక్టర్ బరుపాటి గోపి అధ్యాపకులు అనిత, శ్రీనివాసరావు, సంజీవ, శ్రీనివాస్ తదితరులు మరియు నాన్-టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## వృత్తిలో గాయపడిన గీత కార్మికులకు ఉచిత వైద్యం: డాక్టర్ శిగ విజయకుమార్

**విజయ్ కుమార్‌ను సన్మానించిన కల్లుగీత కార్మిక సంఘం నాయకులు**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: వృత్తిలో గాయపడిన గీత కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తున్నామని, గౌడ బిడ్డగా నాకు సంతృప్తి ఇచ్చిన అంశం అని డాక్టర్ శిగ విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వి రమణయ్య, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు హనుమకొండ జిల్లాకు వచ్చిన సందర్భంగా హనుమకొండ జిల్లా కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో వృత్తిలో గాయపడిన గీతా కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తున్న గౌడబిడ్డ శిగ విజయకుమార్ గౌడ్ ను కాజీపేటలో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ గీత కార్మికులు తమ వృత్తిలో సరైన ఆదరణ లేకపోవడంతో జీవితం దుర్భలం అవుతున్నదని, అలాంటివారికి హైదరాబాద్ నాగోల్ లోని సుప్రజా హాస్పిటల్ లో తాటి చెట్లపై నుండి పడిన గీత కార్మికులకు ఉచిత కార్పొరేట్ వైద్యం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సురుగు రాజేష్ గౌడ్, కాజీపేట మండల అధ్యక్షుడు మోడం రాజేందర్ గౌడ్, జిల్లా గౌరవ సలహాదారు బుర్ర రాజన్ బాబు, అయినవోలు మండల ప్రధాన కార్యదర్శి కార్తీక్, సోమిడీ సొసైటీ అధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్, హనుమకొండ డిపో మాజీ డైరెక్టర్ మోడం సురేందర్ గౌడ్, టి.శ్యాం సుందర్, మడ్డి దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగులకు మనోధైర్యం కల్పించండి

**జమాతే ఇస్లామి హింద్. అబ్దుల్ బాసిత్**



అశ్వరావుపేట, డిసెంబర్ 3 ( వాయిస్ టుడే) పిల్లలను ప్రేమించని వారు, పెద్దలను గౌరవించని వారు దేవుని పట్ల విశ్వాసం లేని వారని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అన్నారని చిన్నారుల బాగోగులు చూసే వారు, వారి పట్ల ప్రేమ ఆప్యాయత చూపుతూ, వారి అవసరాలను తీర్చే వారంటే అల్లాహ్ కు ఎంతో ఇష్టం అని జమాతే ఇస్లామి హింద్ రామవరం, రుద్రంపూర్ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. డిసెంబర్ 3 తేదీన అంతర్జాతీయ మానసిక వికలాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీనగర్ పంచాయతీ సాయినగర్ బస్తీ లో ఉన్న మానసిక వికలాంగుల పాఠశాలను సందర్శించి వారికి ఆటవస్తువులను , బిస్కెట్లు బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న మనం, మన పిల్లలు చాలా అదృష్టవంతులు అని అలాంటి వరాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అలాగే మన చుట్టూ ఉన్న మానసిక వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. అప్పుడప్పుడు మన పిల్లలతో ఇలాంటి పాఠశాలను సందర్శించి వారిని మనోధైర్యం కల్పించడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంతో ఓపికగా సేవ చేస్తున్న నిర్వాహకులు గౌతమి గారిని అభినందించారు. మనసున్న మారాజులు ఈ పాఠశాలకు తమవంతు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు అబ్దుల్ రహీం, లాయఖలి భక్ష్, జావిద్, రియాజ్ పాఠశాల నిర్వాహకులు గౌతమి, సల్మా ,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అవినీతి నిరోధక శాఖ ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ 1064 ప్రచార పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, డిసెంబర్ 3 ( వాయిస్ టుడే) తెలంగాణ అవినీతి నిరోధక శాఖ ఏ.సి.బి. టోల్ ఫ్రీ నెంబర్ 1064 విస్తృత ప్రచార నిమిత్తం రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఆవిష్కరించారు. లంచం ఇవ్వవద్దని, లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. దేశ అభివృద్ధి కి అవినీతి ఆటంకమని, అవినీతి నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. సమాచారానికి రాష్ట్ర ప్రధాన కార్యాలయం, హైదరాబాద్ 9154388989/040-23251555, వాట్సాప్ నెంబర్ 9440446106, ఇ-మెయిల్ dg_acb@telangana.gov.in%, ఖమ్మం రేంజ్ 9154388981/ 0874-2228663, ఇ-మెయిల్ dsp_acb_kmm@telangana.gov.in ను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిబి డిఎస్పీ వై. రమేష్, ఇన్స్పెక్టర్ ఎన్. శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# రైతులు నేరుగా కూరగాయల వ్యాపారం చేసేలా చర్యలు

**షెడ్లు, ప్లాట్ ఫామ్‌ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



ఖమ్మం, డిసెంబర్ 3 ( వాయిస్ టుడే ): కూరగాయలను పండించే రైతులే నేరుగా వచ్చి రైతు బజార్ లో వ్యాపారం చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 44వ డివిజన్ లో భక్త రామదాసు కళాక్షేత్రం ప్రక్కన ఉన్న పాత అగ్రికల్చర్ మార్కెట్ స్థలం నందు మునిసిపల్ సాధారణ నిధులు 41 లక్షల 50 వేల అంచనా వ్యయంతో చేపట్టిన షెడ్లు, ప్లాట్ ఫామ్ ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం పట్టణానికి చుట్టుప్రక్కల ఉన్న కూరగాయలు పండించే రైతులు నేరుగా మార్కెట్ కు వచ్చి కూరగాయలను అమ్ముకోవడం వల్ల వినియోగదారులకు, రైతులకు లాభం చేకూరుతుందని అన్నారు. రఘునాథపాలెం మండలంలోని వివిధ గ్రామాల్లో కూరగాయలు పండించే రైతులు నేరుగా వచ్చి మార్కెట్ స్థలం నందు నిర్మిస్తున్న షెడ్లు, ప్లాట్ ఫార్మ్ లలో కూరగాయలు అమ్ముకోవాలని మంత్రి తెలిపారు. నగరంలో ఉన్న ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందుతాయని, ఎక్కడా దళారులు రావడానికి వీలు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీమ్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన హెూం గార్డు ఆర్. రాజయ్య


కరీంనగర్ డిసెంబర్ 03(వాయిస్ టుడే)కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని హుజురాబాద్ ట్రాఫిక్ విభాగం నందు హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ఆర్. రాజయ్య దాదాపు 30 సంవత్సరాలు పోలీస్ శాఖలో సేవలందించి మంగళవారం నాడు పదవి విరమణ పొందారు. కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి చేతుల మీదుగా పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. పూలమాల వేసి, శాలువాతో సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ (హెూంగార్డ్స్) మోడెం సురేష్ మరియు హెడ్ కానిస్టేబుల్ లచ్చయ్య పాల్గొన్నారు.




## శ్రీకాంతాచారి త్యాగం మరువలేనిది

**ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు సుధాకరాచారి**

తొర్రూరు, డిసెంబర్ 3 వాయిస్ టుడే :మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన అమరవీరుడు శ్రీకాంత్ చారి త్యాగం తెలంగాణ ప్రజలు మరువలేరని ఎస్టీయు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి తెలిపారు. శ్రీకాంతాచారి 14వ వర్ధంతిని పురస్కరించుకొని హరిపిరాల ఉన్నత పాఠశాలలో మంగళవారం భోజన విరామ సమయంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుధాకరాచారి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులు తమ ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలు మరవద్దు అన్నారు.తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన కాసోజు శ్రీకాంతాచారి ఉద్యమ స్పూర్తిని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.శ్రీకాంత్ చారి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు.ఈ సందర్భంగా శ్రీకాంతాచారిని స్మరిస్తూ ఆయనకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బి. వెంకటేశ్వరరావు,ఉపాధ్యాయులు ఎం.రవి,మధుకర్ రెడ్డి,రాజేశ్వర్, నారాయణ,కుమార్,సంపత్ కుమార్,శంకర్, రవీందర్, తస్లీమా సుల్తానా,మహేందర్, సంపత్, ఆంజనేయులు, రాజు,చంద్ర ప్రకాష్, నిమ్మల రవి, మౌనిక సతీష్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం కల్పించాలి

తొర్రూరు, డిసెంబర్ 3 వాయిస్ టుడే : డివిజన్ కేంద్రమైన తొర్రూరులో 30 పడకల తో కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి లో మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ప్రధాన కార్యదర్శి కందాల రంగయ్య అన్నారు. పివైఎల్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆ సంఘం నాయకులు సందర్శించి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చిన రోగులకు కనీసం మంచినీరు,మూత్రశాల సౌకర్యం కూడా లేదని అన్నారు.అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని పేరుతో కాలయాపన చేయటం అవసరమగు మందులను అందుబాటులో ఉంచకపోవడం లాంటి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఏడు నెలల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అన్నారు.వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేశామని చెప్పుకుంటున్న ఆ ప్రయత్నాలు ఏవి కనిపించడం లేదని ఆయన అన్నారు. 100 పడకల హాస్పిటల్ కు సంబంధించిన స్టాప్ నేడు వైద్య సేవలు అందించకుండా కాలయాపన చేయాల్సి వస్తుందని అన్నారు. పేద సామాన్య ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్స్ కు పోయి వేలకు వేలు ఖర్చు చేస్తూ వైద్య సేవలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్న అవకాశాలు ప్రజలకు దక్కకుండా సరికాదని అన్నారు. దీనిపైజిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని తొర్రూరు 100 పడకల హాస్పిటల్ కి సంబంధించిన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ఆయన కోరారు. పై సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే తమ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని రంగయ్య అన్నారు. పి వై ఎల్ రాష్ట్ర నాయకులు బంగారు శ్రీనివాస్ డివిజన్ కార్యదర్శి ధారావత్ సంతోష్ మురళి , నవీన్ తదితరులు ఈ సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ కొండ మురళిని కలిసిన శామంతుల శ్రీనివాస్

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 03: టీ పి సి సి జిల్లా లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ మంగళవారం నాడు ఏ మ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో మాజీ ఏమ్మెల్సీ కొండ మురళీధర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి అయన కు,కృష్ణుడి ప్రతిమను అందజేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని చిత్తుగా ఓడించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన సందర్భన్ని పురస్కరించుకొని క్యాంపు కార్యాలయంలో కొండమురళీధర్ రావును కలిసి అయన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విజయ రాంచందర్, రాధిక, సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.




# నిందితుడిని కఠినంగా శిక్షించాలి

## కెవిపిఎస్ డిమాండ్

ఖమ్మం, డిసెంబరు 03 ( వాయిస్ టుడే ) కులాంతర వివాహం చేసుకుందని కులదురహంకారంతో కానిస్టేబుల్ నాగమణిని హత్య కు పాల్పడిన ఆమె సోదరుడు పరమేష్ ను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్ లు డిమాండ్ చేసారు. తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామానికి చెందిన కొంగరి నాగమణి కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూ నవంబర్ 10 న యాదగిరి గుట్టలో శ్రీకాంత్ అనే దళిత యువకుడిని కులాంతర వివాహం చేసుకున్నారు. నాగమణికి తల్లి తండ్రులు లేరు. కుటుంబానికి కొంత ఆస్థి ఉంది. తక్కువ కులం వాడిని పెళ్లి చేసుకోవడమే కాకుండా ఆస్తిలో వాటా తీసుకుంటుందని నాగమణి సోదరుడు ఈ దుర్మార్గమైన దారుణ ఘాతుకానికి పాల్పడ్డాడు. తక్కువ కులం వాడిని పెళ్లిచేసుకుంటావా అంటూ డ్యూటీకి వెళ్తున్న కానిస్టేబుల్ నాగమణిని తోబుట్టువైన తమ్ముడు పరమేష్ కారుతో వెనుక నుంచి స్కూటీని ఢీకొట్టి వేటకోడవలితో నరికి చంపాడు. ఈ దుర్మార్గానికి పాల్పడిన పరమేష్ ను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని తెలంగాణా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రోత్సహం, రక్షణ కరువైంది. కులదురహంకార దాడులకు, హత్యలకు పాల్పడుతున్న వారిపై కేసులు లేవు, అరెస్ట్ లు లేవు. అందుకే ఇలాంటి దుర్మార్గమైన దారుణమైన కులదురహంకార హత్యలు బహిరంగంగా జరుగుతున్నాయన్నారు.

గతంలో మన రాష్ట్రంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ కు చెందిన మారుతిరావు తన బిడ్డ అమృత ఎస్సీ కులానికి చెందిన ప్రణయ్ ని పెళ్లి చేసుకుంటే అతికిరాతకంగా చంపాడు. ఈరోజు నాగమణి తమ్ముడు పరమేష్ కూడా కులదురహంకార హత్యకు పాల్పడ్డాడు. కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ హత్యకు ప్రోత్సహించిన వారిని హత్య చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కేవిపిఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దళితుడి వివాహం చేసుకున్నందుకు హత్య చేసిన పరమేష్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు హత్యానేరం కింద కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నాగమణి భర్త శ్రీకాంత్ కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పిస్తూ శ్రీకాంత్ కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# ప్రైవేట్ హాస్పిటల్‌పై డయాగ్నొస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

### ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలి

### పి వై ఎల్ పి ఓ డబ్ల్యు డిమాండ్

ఖమ్మం, డిసెంబర్ 3 ( వాయిస్ టుడే ): ప్రభుత్వ ఆసుపత్రులో నాణ్యమైన వైద్యం పూర్తిస్థాయిలో అంతక పోవడంతో పేదలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. దీనిని ఆసరాగా చేసుకున్న కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ చిన్న రోగాన్ని పెద్దగా చూపుతూ పేదల నుంచి పెద్దమొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ శిరోమణి పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటల్ బలోపేతం చేయాలని డిమాండ్ చేస్తూ పి వై ఎల్ పి ఓ డబ్ల్యు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం తలపెట్టింది అందులో భాగంగా మంగళవారం పి ఓ డబ్ల్యు-పి వై ఎల్ బృందం ఖమ్మం నగరంలోని పలు ప్రైవేట్ హాస్పిటల్స్ ను సర్వే చేసి అనంతరం డాక్టర్స్ తో మాట్లాడారు

ఖమ్మం జిల్లాలోని కొన్ని ప్రైవేట్ హాస్పిటళ్లలో దోపిడీ ఎక్కువైంది ఎవరైనా అనారోగ్యంతో హాస్పిటల్ లో అడుగుపెడితే చాలు వివిధ రకాల టెస్టులు రాసి అందినకాడికి దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరికొన్ని ప్రైవేట్ హాస్పిటళ్ల యాజమాన్యాలు కొందరు ఆర్ఎంపీలు, పిఆర్ఓలను ఏజెంట్లుగా మార్చుకుని పేషెంట్లను రప్పించుకుంటున్నారని వారన్నారు. పేషంట్ల సమస్య, బిల్లును బట్టి కమీషన్ అందజేస్తున్నాయి. చిన్నా పెద్ద, ముసలి, ముతక ఇలా ఎవరినీ వదిలిపెట్టడం లేదు వైద్య పరీక్షల పేరుతో, మందుల పేరుతో ఆపరేషన్ల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలానే అనుమతి లేని ప్రైవేట్ హాస్పిటల్ పై డయాగ్నొస్టిక్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి కోరారు. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేసి ప్రైవేట్ హాస్పటల్ దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు లేని ఎడల పెద్ద ఎత్తున ఉద్యమానికైనా వెనకాడబోమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సర్వేలో పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకినపల్లి లలిత ఆవుల మంగతాయి జిల్లా ఉపాధ్యక్షులు ఝూన్సీ పి వై ఎల్ నాయకులు తోట రమేష్, శివ పాల్గొన్నారు.



# దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం, డిసెంబర్ -03 ( వాయిస్ టుడే ): పట్టుదలతో ముందడుగు వేసి దివ్యాంగులు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం స్థానిక టి.ఎన్.జి.ఓస్. ఫంక్షన్ హాల్ లో జిల్లా మహిళా, శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగుల్లో ఆత్మస్థైర్యం నింపడానికి క్రీడా పోటీలు దోహదపడతాయని, ఎందులోను మేము ఎవరికి తక్కువ కాదని, ఎల్లప్పుడూ అన్ని రకాల ఆటల పోటీలలో పాల్గొంటూ ఉండాలని, చిన్న, పెద్ద కష్టాలైనా ధైర్యంగా ఎదుర్కొనే గుండె ధైర్యం కలిగినవారని, ఏ కష్టం వచ్చినా కలెక్టర్ గా కాకుండా కుటుంబ సభ్యుడిగా నేను మీకు అండగా ఉంటానని, ఎప్పుడైనా తనను కలవచ్చని తెలిపారు. అర్హత మేరకు ప్రతి ప్రభుత్వ పథకం ద్వారా దివ్యాంగులకు లబ్ధి చేకూర్చేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని, పట్టుదలతో ముందడుగు వేసి దివ్యాంగులు అన్నీ రంగాలలో రాణించాలన్నారు. అనంతరం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సర్దార్ పటేల్ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులను, సర్టిఫికేట్లు, ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, దివ్యాంగులు, స్వచ్ఛంద సేవా సంఘం ప్రతినిధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం. కప్ బ్రోచర్, లోగోను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల




ఖమ్మం, డిసెంబర్ 3 ( వాయిస్ టుడే ) ఖమ్మం నగరంలో విలీనమైన, నూతన కాలనీలలో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ పరిధిలోని 8వ డివిజన్ వైఎస్ఆర్ నగర్ కాలనీలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 4 కోట్ల 10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వైయస్సార్ కాలనీ ప్రజల అభ్యర్థన మేరకు ఈనాడు కార్యాలయం వద్ద రిక్వెస్ట్ బస్ స్టాప్, బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని మంత్రి ఖమ్మం ఆర్టీసి అధికారులను చరవాణిలో ఆదేశించారు. ఎస్.ఆర్. గార్డెన్స్ నుంచి వై.ఎస్.ఆర్. నగర్ కాలనీ వైపు నుండి మండలానికి వెళ్ళే రోడ్డులో బస్సులు లేక పాఠశాల విద్యార్థినులు, మహిళలకు ఇబ్బంది ఉన్నందున ప్రత్యేకంగా బస్సు వేయాలని మంత్రి సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, నూతనంగా ఇండ్లు నిర్మించుకున్న పేదల కాలనీలు, నగరంలో నూతనంగా విలీనమైన గ్రామాల దగ్గర మౌళిక వసతులు కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చామని, దానిని నిలబెట్టే దిశగా ముఖ్యమంత్రితో చర్చించి ప్రత్యేకంగా 100 కోట్ల నిధులు తెచ్చామని అన్నారు.

వైయస్సార్ కాలనీలో ప్రజలకు ఉన్న విద్యుత్ కనెక్షన్ల సమస్య పరిష్కరించాలని, మున్సిపల్ అధికారులు సక్రమమైన ఇండ్లకు ఇంటి నెంబర్ వెంటనే కేటాయించాలని మంత్రి సూచించారు. గత 5 సంవత్సరాల కాలంలో అనేక అరాచకాలు జరిగాయని, వీటిని విచారించి న్యాయంగా ఉన్న వారికి తప్పనిసరిగా వసతులు కల్పించాలని అన్నారు.

అనంతరం సిఎం కప్ క్రీడా పోటీల బ్రోచర్, లోగో లను మంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఆర్డీఓ నరసింహా రావు, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, కొత్తపల్లి నీరజ, జిల్లా యువజన, క్రీడా సంక్షేమ శాఖ అధికారి సునీల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ధర్నాను జయప్రదం చేయండి

## సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్

ఖమ్మం, డిసెంబర్ 3 ( వాయిస్ టుడే ): మహిళలకు ఉచిత ప్రయాణం పేరిట ప్రభుత్వం ప్రకటించిన పథకము నీరుగారి పోతుందని సరైన బస్సులు లేకపోవడం కారణంగా మహిళలు విద్యార్థినిలు నిరుద్యోగులు ఆ పథకాన్ని సరిగా వినియోగించుకునే పరిస్థితి లేదని ప్రయాణికుల సంఖ్య కనుగుణంగా బస్సులు పెంచాలని,రద్దయిన గ్రామీణ రూటులో బస్సులో పునరుద్ధరించాలని, కాలం చెల్లిన బస్సులోను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో రేపు ఖమ్మం జిల్లాలో బస్ డిపోలు ముందు జరిగే ఆందోళన జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ బందెల వెంకయ్య పిలుపునిచ్చారు. మంగళవారం నాడు రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో ఖమ్మం డివిజన స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ కాలం చెల్లిన బస్సులతో ప్రయాణికులు అనే అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని గ్రామీణ ప్రాంతాల నుంచి విద్య ఉపాధి హాస్పిటల్స్ వచ్చేందుకు సరైనటువంటి బస్సు సర్వీసులు లేవని వారుఆవేదన వ్యక్తం చేశారు.ఫ్రీ టికెట్ మహిళా మనలపై కండక్టర్లు దురుసు ప్రవర్తన కూడా అక్కడక్కడ జరుగుతా ఉందని వీటన్నిటిని నిరోధించడం కోసం మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలో అన్ని డిపోల ముందు పెద్ద ఎత్తున మహిళలు ప్రజలు ధర్నాలోకి పాల్గొని భాగస్వామ్యం కావాలని ఆయన సందర్భంగా కోరారు.రాజకీయ లేకుండా అర్హులందరికీ ఇల్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో డివిజన జిల్లా నాయకులు మలిదు నాగేశ్వరరావు ఖమ్మం కార్యదర్శి ఝాన్సీ నాయకులు మంగతాయి కే శ్రీను శోభ రాకేష్ అప్పారావు శ్రీను మల్లయ్య పాల్గొన్నారు.

# శ్రీకాంతాచారి త్యాగం చిరస్థాయిగా నిలుస్తుంది

### మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



ఖమ్మం, అక్టోబర్ 3 ( వాయిస్ టుడే ): తెలంగాణ మలి దశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 2009 డిసెంబర్ 3న తన ప్రాణాలను అర్పించిన కాసోజు శ్రీకాంతాచారి త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుందని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ, నాడు కేసీఆర్ అరెస్టుకు నిరసనగా నవంబర్ 29న ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్న శ్రీకాంతాచారి ఐదు రోజుల పాటు గాయాలతో పోరాడి, చివరకు డిసెంబర్ 3, 2009న 'జై తెలంగాణ' నినాదంతో తుదిశ్వాస విడిచారు" అని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు శ్రీకాంతాచారి చేసిన ఆత్మార్పణం తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తుందని, తెలంగాణ ఉద్యమ విజయానికి ఆయన త్యాగం స్ఫూర్తిగా నిలిచిందన్నారు. మనమంతా అమరవీరుల త్యాగాలను సర్మించుకుంటూ వారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని నామ తెలిపారు.

# ఒక జిల్లా.. ఒకే ఉత్పత్తి (ఓడీఓపీ) అమలు పరిస్థితి ఏమిటి..?

## లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం. డిసెంబర్ 3 ( వాయిస్ టుడే ): ఒక జిల్లా..ఒకే ఉత్పత్తి(ఓడీఓపీ)అమలుపై ప్రస్తుత స్థితి ఏమిటి..? అని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా.. ప్రత్యేక ఉత్పత్తుల మార్కెటింగ్, ఎగుమతులకు తీసుకున్న చర్యలు, చిన్న, సన్న కారు రైతుల కోసం జిల్లా-నిర్దిష్ట ప్రణాళికను రూపొందించడంలో రాష్ట్రాల పాత్ర పై.. మంగళవారం ప్రశ్నలు సంధించారు. దీనికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖల సహాయ మంత్రి జితిన్ ప్రసాద లిఖితపూర్వక సమాధానమిచ్చారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ (%ాణఖ్రా%) అంటే..ఒక జిల్లా నుంచి కనీసం ఒక ఉత్పత్తిని ఎంపిక చేసి.. బ్రాండ్, ప్రచారం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఇలా. దేశవ్యాప్తంగా 782 జిల్లాల నుంచి 1,259 ఉత్పత్తులను గుర్తించామని చెప్పారు. వస్త్రాలు, వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, హస్తకళలు తదితర రంగాలు ఉన్నట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగా తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో మిర్చి పంటకు, అలాగే గ్రానైట్ పరిశ్రమకు విశేష ప్రాచుర్యం కల్పిస్తున్నట్లు..తెలిపారు..

ఇంకా..ఉత్పత్తులు దేశీయ ప్రదర్శనలలో పాల్గొనడాన్ని సులభతరం చేశామని, ప్రభుత్వ ఇ-మార్కెట్‌ప్లేస్ (GeM) కోసం ఇ-కామర్స్ ఆన్-బోర్డింగ్ డ్రైవ్‌లు అందుబాటులోకి తెచ్చామని, అంతర్జాతీయ స్థాయిలో ప్రోత్సహించేలా.. విదేశాల్లో కూడా జరిగేలా, కొనుగోలుదారుల సమావేశాలు నిర్వహించేలా.. చర్యలు చేపట్టినట్లు వివరించారు. ఇంకా.. డిస్ట్రిక్ట్ యాజ్ ఎక్స్‌పోర్ట్ హబ్ (DEH) చొరవ కింద, దేశంలోని అన్ని జిల్లాల్లో ఎగుమతి సామర్థ్యం ఉన్న ఉత్పత్తులపై.. వాటాదారులతో సంప్రదింపులు జరుగుతుందని తెలిపారు.

### సంస్థాగతంగా చర్యలు..

జిల్లా స్థాయిలో స్టేట్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ (SEPC), డిస్ట్రిక్ట్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ (DEPC)ని ఏర్పాటు చేయడం ద్వారా అన్ని రాష్ట్రాలు/UTSలో సంస్థాగత యంత్రాంగం ఏర్పాటు చేయబడిందని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డికి.. కేంద్ర సహాయ మంత్రి తన జవాబులో వివరించారు. ఈ పథకం అమలులో రాష్ట్రాల పాత్ర కీలకమని తెలపారు. ప్రత్యేకమైన బ్రాండింగ్‌ను అభివృద్ధి చేయడం, అంకితమైన నోడల్ అధికారులను నియమించడం, విక్రేత డేటాబేస్ సృష్టించడం, సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలు, ప్రదర్శనలు నిర్వహించడం రాష్ట్రాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. జిల్లా-నిర్దిష్ట ఉత్పత్తుల గుర్తింపు, ప్రాంతీయ వస్తువులకు ప్రత్యేక గుర్తింపును సృష్టించడం ద్వారా రైతులకు, మధ్య తరహా వ్యాపారవేత్తల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళిక రూపొందించిందని.. ఈ సందర్భంగా ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి వివరించారు.

# ఇందిరమ్మ ఇళ్ల కోసం దళావులను నమ్మి మోసపోవద్దు

## అర్హులకు పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




కూసుమంచి. డిసెంబర్ 3 ( వాయిస్ టుడే ): మండల పర్యటనలో తెలంగాణ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కామెంట్స్ సంవత్సరం క్రితం ఇదే రోజు పది సంవత్సరాల నిరంకుశ పాలనకు చరమగీతం పాడి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారు.

ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల,రైతుల రాజ్యం

గడిచిన పది సంవత్సరాల్లో మాయమాటలు నమ్మి రాజ్యం అప్పగిస్తే సంపద కొల్లగొట్టారు

7 లక్షల కోట్ల అప్పు చేస్తే ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అప్పు కింద ప్రతి సంవత్సరం 6500 కోట్ల రూపాయలు కడుతుంది.27 రోజుల్లో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం. యువతకు 53 వేల ఉద్యోగాలు ఇచ్చాము.లి రెండు వందల ఉచిత విద్యుత్,500 కే గ్యాస్,ఆర్టీసీ బస్సు లో మహిళలకు ఉచిత ప్రయాణం ఇచ్చిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం.వరి వేస్తే ఉరి అని గత ప్రభుత్వం అంటే ఇందిరమ్మ ప్రభుత్వం 500 బోనస్ ఇచ్చింది. గతంలో ధాన్యానికి తరుగు తీస్తే ఇప్పుడు ఒక్క కేజీ కూడా తరుగు తీయలేదు. రైతు భరోసా సంక్రాంతి తరువాత ఇస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.ఈనెల 5 న యాప్ ఒపెన్ చేస్తున్నాం.ప్రతి గ్రామానికి బృందాలు వస్తాయి.10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం చేయిస్తున్నాం .గత బీఆర్ఎస్ ప్రభుత్వం మెస్ చార్జీలు, కాస్మొటిక్ చార్జీలు పెంచలేదు ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక పెంచాం..రాష్ట్ర వ్యాప్తంగా 66 లక్షల 77 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తే 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండింది.. రైతుల మోములో ఆనందం చూస్తున్నాము. గత పెద్దల నిర్ణయాలు పెద్దోళ్ల కోసం ఉండి పేదవాళ్ళను మర్చిపోయారు. ఈ ప్రభుత్వం పేదవారి శ్రేయస్సు కోసం పని చేస్తుంది. పార్టీలకు అతీతంగా పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. గత ప్రభుత్వం పదేళ్లలో గ్రామాల్లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. మొదటి విడత లో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తున్నమ్. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల కొనుగోలు కేంద్రాలు ఉన్నాయి.. ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 99 వేల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం వచ్చింది.. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఏ దళారికి రూపాయి ఇవ్వాల్సిన పనిలేదు. ప్రభుత్వం పేదవారికి ఇళ్ళు ఇచ్చితీరుతుంది. రాబోయే నాలుగు సంవత్సరాలు కూడా ఈ ప్రభుత్వం ఉండే విధంగా పనిచేస్తాం.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అన్నీ అమలు చేస్తున్నా మన్నారు.

# రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి

**16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తీయాలి**

**ఉత్పత్తిలో నాణ్యత, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**ఏరియా జీఎంలకు సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాలు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 3 : పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ను దృష్టిలో ఉంచుకుని సింగరేణితో ఒప్పందం ఉన్న థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరిపడా బొగ్గును సరఫరా చేసేందుకు వీలుగా రోజుకు 2.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తి సాధనకు వీలుగా రోజుకు 16 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి ఉన్న 120 రోజుల్లో ప్రతీ నిమిషం విలువైనదని.. ఉత్పత్తి లక్ష్య సాధనకు అన్ని ఏరియాలు సమష్టిగా కృషి చేయాలన్నారు.

మంగళవారం అన్ని ఏరియాల జీఎంలతో ఉత్పత్తిపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గనులలో ప్రతీ నిమిషం ఉత్పత్తికి కీలకమైనదని, ఆలస్యంగా ఉత్పత్తి కార్యకలాపాలు జరగకుండా ప్రతీ గని మేనేజర్, ప్రాజెక్టు అధికారి చొరవ తీసుకోవాలన్నారు. ఉదయం 7 గంటల వరకు అందరు అధికారులు గనుల వద్దకు చేరుకుని కార్మికులకు దిశా నిర్దేశం చేయాలని స్పష్టం చేశారు. ప్రతీ ఒక్కరూ విధిగా 8 గంటల పాటు పనిచేసేలా చూడాలని, క్రమశిక్షణ పాటించకపోతే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. కంపెనీ యంత్రాల పనితీరును మెరుగుపరచాలని, కనీసం 18 గంటలు వినియోగించేలా చూడాలన్నారు. అదే సమయంలో ఉత్పత్తి సాధనలో నాణ్యతకు, రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. నాణ్యమైన బొగ్గును సరఫరా చేయడం ద్వారా సింగరేణి వినియోగదారులను కాపాడుకోగలమని, పోటీ మార్కెట్లో నిలదొక్కుకోగలమన్నారు. స్వీయ రక్షణ కు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. నూతన ప్రాజెక్టులైన కొత్తగూడెంలోని వీకే ఓసీ, ఇల్లందులోని రోంపేడు ఓసీలో వచ్చే మూడు నెలల్లో ఉత్పత్తి ప్రారంభమయ్యేలా చూడాలన్నారు. అదే సమయంలో ఒడిశా నైనీ బ్లాక్లో చెట్ల గణన కొంత పూర్తయిన నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తితో ముడిపడిన ఇతర కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, వేంకటేశ్వరరెడ్డి, జీఎం(కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) డి.రవి ప్రసాద్, కార్పోరేట్ జీఎంలు, ఏరియా జీఎంలు పాల్గొన్నారు.



## పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహిస్తున్న రంగోలి, మెగా వైద్యశిబిరంను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి వాస్ టుడే డిసెంబర్ 3: మంగళవారం కామారెడ్డి పురపాలక సంఘం కార్యాలయంలో మహిళలకు నిర్వహిస్తున్న ముగ్గుల పోటీలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు, సిబ్బందికి నిర్వహిస్తున్న మెగా వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ ఇందు ప్రియ, మున్సిపల్ కమీషనర్ శ్రీహరి, డిప్యూటీ ఈఈ వేణు గోపాల్, కౌన్సిలర్స్, తదితరులు పాల్గొన్నారు.



## వసతి గృహాల్లో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించాలి

**మేజిస్ట్రేట్ వి.శివ నాయక్.**

భద్రాచలం, డిసెంబర్ 03 ( వాయిస్ టు డే ) వసతి గృహాల్లో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాలని భద్రాచలం జ్యుడీషియల్ కోర్ట్ మేజిస్ట్రేట్ వి.శివ నాయక్ అన్నారు. ఆయన భద్రాచలం లోని ప్రభుత్వ వసతి గృహాలను మంగళవారం తనిఖీ చేసారు.

స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు పోస్ట్ మెట్రిక్ బాలుర వసతి గృహము ను జడ్జి తనిఖీ చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, త్రాగునీరు వంటి సదుపాయాలు హాస్టల్లో ఖచ్చితంగా ఉండాలని న్యాయమూర్తి వార్డెన్ ని, వంట మనుషులని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా జడ్జి వి శివ నాయక్ ప్రత్యేక బాలల పాఠశాలను సందర్శించారు. అక్కడి విద్యార్థులతో కలిసి కేక్ కటింగ్ చేపించారు. తినుబండారాలు, ఫ్రూట్ జ్యూసులు అందజేశారు. అంగ వైకల్యాన్ని హేళన చేస్తూ ప్రవర్తించిన వారిని కఠినంగా శిక్షిస్తామని ఆయన హెచ్చరించారు. స్కూలు పిల్లలకి మూడు కుట్టు మిషన్ లు బహుకరిస్తామని మేజిస్ట్రేట్ హామీ ఇచ్చారు. నేర్చుకున్న వారి కి జీవన ఉపాధి కి భవిష్యత్తు లో ఉపయోగ పడతాయని అన్నారు. ప్రిన్సిపల్ అరుణ కుమారి జడ్జి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు సతీష్, శారద, రమణ, సంధ్య, తిరుమలరావు పాల్గొన్నారు.

## జిల్లాలో డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం పర్యటన



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 3: జిల్లాలో మంగళవారం డిజాస్టర్ మేనేజ్మెంట్ కేంద్ర, రాష్ట్ర బృందం సభ్యులు పర్యటించారు. మొదట జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ ఈ సీజన్ లో వర్షాలు, వరదల వల్ల జిల్లాలో సంభవించిన నష్టాలను, అధికారులు చేపట్టిన సహాయక చర్యలను బృందం సభ్యులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. భారీ వర్షాలు నేపథ్యంలో ఏడు ముంపు ప్రభావిత మండలాల్లో పంట నష్టంతో పాటు దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ వ్యవస్థ వంటివి ప్రాంతాల వారీగా వివరించారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం చేపట్టిన సహాయక చర్యలను తెలిపారు. అదేవిధంగా వరద ముంపు ప్రాంతాల ప్రజలకు శాఖల వారీగా అప్రమత్తమై చేపట్టిన తక్షణ చర్యలు, గోదావరి వరదలు లోతట్టు ప్రాంతాల ప్రజలను తరలించిన విధానాలను జిల్లా అదనపు కలెక్టర్ డిజాస్టర్ మేనేజ్మెంట్ బృందం సభ్యులకు తెలిపారు. వరదల సమయంలో సహాయక చర్యలను చేపట్టేందుకు వినియోగించిన భారీ డ్రోన్లు, పుట్టీలు,పడవలు ఇతర పరికరాల గురించి తెలిపారు. పలుమార్లు గోదావరి పెరిగినప్పుడు భద్రాచలం పట్టణ వాసులకు చేపట్టిన తక్షణ చర్యలు, వరదలు తగ్గిన తర్వాత నిర్వహించిన పారిశుద్ధ్య పనులు, పోలీసులు, వైద్యశాఖ తోడ్పాటు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు అందించిన మార్గదర్శకాలను అదనపు కలెక్టర్ వివరించారు. వరదల వలన వివిధ శాఖల ఆధ్వర్యంలో జరిగిన నష్టాల అంచనాలను బృందం సభ్యులకు జిల్లా అధికార యంత్రాంగం వివరించింది. అనంతరం కేంద్ర బృందం సభ్యులు జిల్లాలోని వరద ముంపు గురైన మణుగూరు, అశ్వాపురం, బూర్గంపాడు మండలాలలోని పలు ప్రాంతాలను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించారు. జిల్లాకు వచ్చిన డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారుల బృందంలో ప్రవీణ్ , శ్రీనివాస చారి ఐశ్వర్య రవి పాల్ అధికలాం, సాయిబాబా, ప్రదీప్ కుమార్, వరుణ్, మోతిలాల్, శ్రీనివాస్ ఉన్నారు.

## న్యూమోనియా బాధితుడికి సకాలంలో ఓ నెగటివ్ రక్తం అందజేత

**58వ సారి సకాలంలో రక్తాన్ని అందజేసిన రక్తదాత కిరణ్**



కామరెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 3 : కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన మధుసూదన్ రెడ్డి (58) న్యూమోనియా వ్యాధితో నిమ్స్ వైద్యశాలలో చికిత్స పొందుతుండడంతో వారికి అత్యవసరంగా ఓ నెగటివ్ రక్తం అవసరమని వైద్యులు సూచించడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా డాక్టర్ బాలు ను సంప్రదించడంతో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన రక్తదాత వెంటనే స్పందించి హైదరాబాద్ వెళ్లి 58 వ సారి ఓ నెగటివ్ రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదాత కిరణ్ గతంలో చాలా సందర్భాల్లో అనీమియా వ్యాధితో బాధపడుతున్న గర్భిణీ స్త్రీల కోసం,వివిధ ఆపరేషన్ల నిమిత్తమై, కరోనా సమయంలో కూడా రక్తాన్ని అందజేయడం జరిగిందని,ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడమే కాకుండా డెంగ్యూ వ్యాధితో బాధపడే వారికి కావలసిన తెల్ల రక్త కణాలను సకాలంలో అందజేస్తూ మానవత్వాన్ని చాటడం జరుగుతుందని,యువత వీరిని స్ఫూర్తిగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలన్నారు. సకాలంలో స్పందించి రక్తదానం చేసిన రక్తదాత కిరణ్ కు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అభినందనలు తెలియజేశారు.

## డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన కందిమల్ల వీరబాబు

**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి**

**మా గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు వీరబాబు**



ముదిగొండ మండలం డిసెంబర్ 3 వాయిస్ టుడే: ముదిగొండ మండల పరిధిలోని యడవల్లి గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మి నరసింహస్వామి దేవాలయ అభివృద్ధికి “ 4 కోట్ల 75 లక్షల” జీ.ఓ (గవర్నమెంట్ ఆర్డర్) జీవో ఇవ్వడంతో.. ఈ సందర్భంగా మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బీ బ్లాక్ అధ్యక్షుడు మాజీ ఎంపీటీసీ సభ్యులు కందిమల్ల వీరాబాబు గౌడ్ మంగళవారం ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మరియు ప్రణాళిక మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్కని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే ఇచ్చి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## మెగా ఫుడ్ పార్క్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

సత్తుపల్లి,డిసెంబర్– 3 ( వాయిస్ టుడే ): ఈనెల 5న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క మల్లు, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, వ్యవసాయ, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి లు పాల్గొని బుగ్గపాడు మెగా ఫుడ్ పార్క్ ను ప్రారంభించనున్న నేపథ్యంలో కలెక్టర్, మెగా ఫుడ్ పార్క్ ను సందర్శించి, తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ అధికారులతో మంగళవారం చర్చించారు. దాదాపు పదివేల మంది రైతులు ప్రజలు ఈ సభలో పాల్గొననున్నట్లు, వారు ఎలాంటి ఇబ్బందులు పడకుండా త్రాగునీరు, జర్మనీ హాంగర్ టెంట్, క్వాలిటీ సౌండ్ సిస్టమ్, సరిపడ కుర్చీలు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, ఫుడ్ పార్క్ సంబంధించిన అన్ని అంశాలు తెలియపరిచేలా స్టాల్స్, ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ప్రోటోకాల్ విషయంలో అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఉన్నతాధికారులు సమన్వయంతో కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా నాయకులు డా. మట్టా దయానంద్ విజయకుమార్, టీజీఐఐసీ సిఈ వినోద్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్మరత్ చంద్ర, జోనల్ మేనేజర్ మహేశ్వరరావు, కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర గౌడ్, ఎమ్మార్వో యోగేశ్వరరావు, ఎంపీడీవో నాగేశ్వరరావు, ఎంఈఓ రాజేశ్వరరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.



**ఈనెల 29న అఖండ భజన భక్తి గీతాల గానామృతం సుదీర్ఘగానలహరి కార్యక్రమానికి రామ్ సహాయం రఘురామిరెడ్డికి ఆహ్వానం**

ఖమ్మం రూరల్ డిసెంబర్ 3 వాయిస్ టుడే : ప్రపంచ స్థాయిలో గుర్తింపు సాధించడానికి చేస్తున్న ప్రయత్నంలో భాగంగా శ్రీ అవధూవతేంద్ర మణికంఠ భజన బృందం కార్యక్రమాల నిర్వహణ అధ్యక్షులు ప్రముఖ భక్తి గీతాలు గాయకులు శ్రీనాగసాయి , పేరం నవీన్ డిసెంబర్ 29న ఆదివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో అఖండ భజన భక్తి గీతాలు మరియు జనవరి 5 జయహో జానపదం అను ఇంటర్నేషనల్ కార్యక్రమాలను ఉదయం నుండి సాయంత్రం వరకు 12 గంటల పాటు నిర్విరామంగా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు . సుదీర్ఘంగా12 గంటల పాటుసాగే ఈ కార్యక్రమంలో తెలుగు , జీనియస్ , వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇలా మూడు ఇంటర్నేషనల్ రికార్డ్స్ సాధించబోతున్నట్లు తెలియజేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ సభ్యులు రామ సాయం రఘురాంరెడ్డి పార్టీ ఆఫీసు నందు మర్యాదపూర్వ కలిసి ఆహ్వానించడం జరిగింది . రామ సహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ఖ్యాతి ప్రపంచానికి తెలియజేసే ఈ కార్యక్రమం విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా వారు ఆకాంక్షిస్తున్నట్టు తెలియజేశారు . గాయకులు నాగసాయి , నవీన్ , గోపి లను అభినందించారు.

## రూ. 3.51 కోట్ల గంజాయి, అల్ప్రాజోలం కాల్చివేత

కామారెడ్డి వాయిస్ టుడే డిసెంబర్ 3 : కామారెడ్డి జి ల్లాలో 36 కేసుల్లో పట్టుకున్న రూ. 3.51 కోట్ల విలువ చేసే గంజాయి, అల్ప్రాజోలంను కాల్చివేశారు. నిజామాబాద్ జి ల్లా జక్రాన్పల్లి, పెద్దాక్కల్ గ్రామంలో ఉన్న ప్రభుత్వ అమోదం పొందిన శ్రీమెడికెర్ సర్వీస్లో గంజాయిని దగ్ధం చేశారు. కామారెడ్డి జి ల్లాలోని ఐదు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లలోని 36 కేసుల్లో పట్టుబ డిన 783.36కిలోల గంజాయి, 16.625 కిలోల అల్ప్రాజోలం, 2.15 కేజీల డ్రై జి ఫామ్ , 0.852 గంజాయి మొక్కలను కాల్చివేశారు. నిజామాబాద్ జి ల్లా డిప్యూటి కమిషనర్ సోమిరెడ్డి డిస్పోజల్ అధికారిగా ఇచ్చిన అదేశాల మేరకు కామారెడ్డి ఎక్సైజ్ సూపరిండెంట్ హన్మంతరావు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ఎస్హెచ్ఓలు గంజాయిని కాల్చివేశారు. గంజాయిని డిస్పోజల్ చేసిన ఎక్సైజ్ అధికారులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్రెడ్డి అభినందించారు.



# ఏరియా ఆద్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 3 : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించికొని ఈ రోజు మంగళవారం ఉదయం 11గంటలకు కొత్తగూడెం ఏరియా ఆద్వర్యంలో రుద్రంపూర్ ఆర్సిఓఏ క్లబ్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. పాల్వంచలో దివ్యాంగుల కొరకు నిర్వహిస్తున్నటువంటి శాంతి వెల్ఫేర్ డెఫ్ %డ% డంబ్ మెంటల్లీ హాండిక్యాపిడ్ స్కూల్ నుండి గౌతమి స్పెషల్ స్కూల్ నుండి వచ్చిన 50 మంది దివ్యాంగులు ఆటలపోటీలలో ఉత్సాహముగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం. షాలేం రాజు హాజరు అయినారు.

ఈ సందర్భంగా జి.ఎం. మాట్లాడుత సింగరేణి ఛైర్మన్ %డ% మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం, ఐ.ఆర్.ఎస్ ఆదేశాల మేరకు ఈ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము, దివ్యాంగులకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే అని వారి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతుగా సహాయాన్ని అందించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల కొరకు శాంతి వెల్ఫేర్ స్కూల్, గౌతమి స్పెషల్ స్కూల్ చేస్తున్నటువంటి కృషిని అభినందించారు.


ఈ కార్యక్రమానికి జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జె గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జివి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్), బి.శివ కేశవరావు, సీనియర్ పి.ఓ. పర్సనల్ మజ్జి మురళి, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ వి. శ్రీనివాసరావు, శాంతి వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపల్ క్రిసోలైట్ గౌతమి స్పెషల్ స్కూల్ ప్రిన్సిపల్ గౌతమి ఉపాధ్యాయులు, 50 మంది దివ్యాంగులు, సేవా కో–ఆర్డినేటర్ సిహెచ్.సాగర్, సింగరేణి సేవా సెక్రెటరి అనిత, సేవా సభ్యులు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోహెడలో ఘనంగా శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి : (హుస్నాబాద్ నియోజకవర్గం )డిసెంబర్ 03:తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరవీరుడు కాసోజు శ్రీకాంత్ చారి 15వ, వర్ధంతి వేడుకలు భారత రాష్ట్ర సమితి పార్టీ ( బీ. ఆర్. ఎస్ )సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రం లో ఆశవాహ అభ్యర్థి పిడిశెట్టి రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కోహెడ మాజీ ఎంపిటిసి తిప్పారపు నాగరాజు హాజరై శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం హాస్పిటల్ లోని రోగులకు పండ్లు, బ్రేడ్ పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...



శ్రీకాంత్ చారి వీరమరణం ప్రత్యేక రాష్ట్రం కోసం ఎంత ఉద్యమించినా ఎన్ని పోరాటాలు చేసినా ప్రభుత్వాల నుంచి ఎలాంటి స్పందన రావట్లేదని తలచి తెలంగాణ తల్లికి తన అత్మార్పణంతోనైనా పాలకుల మనసుల్లో చలనం వస్తుందని భావించాడు. తన ఆత్మాహుతితోనైనా తెలంగాణ ఉద్యమ జ్వాలలు హస్తినకు తగులుతాయని ఆకాంక్షించాడు. 2009 నవంబరు 29న, హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చౌరస్తాలో జరిగిన ధర్నాలో నడి రోడ్డు మీద అందరూ చూస్తుండగానే ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడుఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడి.నేటికీ పదిహేను సంవత్సరాలు , శ్రీకాంతా చారి హైదరాబాద్‌లోని యశోదా ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు.జోహార్ శ్రీకాంత్ చారి అని వారి తల్లి శంకరమ్మ కు ఎమ్మెల్సీ నామినేటెడ్ పదవి ఇవ్వాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని నాగరాజు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మాజీ మండల అధ్యక్షులు మంద మల్లేశం, మాజీ సర్పంచ్ లు అన్నబోయిన కనుకయ్య, తాళ్లపల్లి ఎల్లయ్య, బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొక్కుల సురేష్ నేత, ముదిరాజ్ సంఘం నాయకులు తేలు యాదగిరి, బీసీ నాయకులు ముంజు ప్రకాష్ గౌడ్, కుమ్మర శాలివాహన సంఘం మండల అధ్యక్షులు గంగాధర్ రమేష్, రాజశేఖర్,సిసిపల్లి మహేందర్ యాదవ్,డి. అనిల్ యాదవ్,శంకర్, సుధాకర్ పాల్గొన్నారు.



## వసుధ ఫౌండేషన్ సేవలు శ్లాఘనీయం

### సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. రామకృష్ణ

భద్రాచలం, డిసెంబర్ 03 (వాయిస్ టు డే ) భద్రాచలం ఏజెన్సీలో వివిధ ఆరోగ్య సమస్యలతో వైద్య చికిత్స పొందుతున్న రోగులకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు శ్లాఘనీయమని భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ అన్నారు. భద్రాచలంలో మంగళవారం ముగ్గురు డయాలసిస్ రోగులకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూతను అందించింది. ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున చెక్కులను డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనూష లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేద రోగులకు ఆపద సమయంలో మేమున్నామంటూ వసుధ ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని అన్నారు. విద్యా, వైద్య రంగాల్లో వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు మర్చిపోలేనివని డాక్టర్ రామకృష్ణ పేర్కొన్నారు. డాక్టర్ అనూష మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సేవలు తన్ను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. వసుధ ఫౌండేషన్ చూపిన బాటలో తాను నడుస్తానని ఆమె పేర్కొన్నారు. డయాలసిస్ తో బాధపడుతున్న ముగ్గురు రోగులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు ను ఆర్థిక సహాయం కోరగా, స్పందించిన వెంకట రామరాజు డయాలసిస్ రోగులకు ఆర్థిక సాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు కు కు సూచించారు. ఈ క్రమంలో అశ్వాపురం మండలం మల్లెల మడుగు గ్రామానికి చెందిన దాసరి బాబు, దుమ్ముగూడెం కు చెందిన మిడియం వెంకటేశ్వర్లు, పాల్వంచ దంతల బోరు కి చెందిన పాయం రాములమ్మ కు రూ. పదివేల చొప్పున ఆర్థిక సహాయాన్ని చెక్ రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు, సభ్యులు పీ వీ. సత్యనారాయణ, ఎస్ కే ఏ షరీఫ్ పాల్గొన్నారు.



## ఆశా కార్యకర్తలకు లెప్రసి సర్వే డబ్బులు వెంటనే చెల్లించాలి

### ఆశా కార్యకర్తల సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్

చేవెళ్ల..డిసంబర్ 3(వాయిస్ టుడే)షాబాద్ మండల పరిధిలోని చందనవెల్లి పిహెచ్సిలో ఆశా కార్యకర్తలకు సర్వే చేసిన లెప్రసీ డబ్బులు వెంటనే చెల్లించి లెప్రసీ సర్వే చేయించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ ఆశా వర్కర్ లందరికీ లేప్రోసి సర్వే చేయాలని జిల్లా అధికారులు చెబుతున్నారు. లేప్రోసి గురించి ట్రైనింగ్ ప్రారంభించారు ఈ నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని,గతంలో లేప్రోసి సర్వే చేసిన డబ్బులు వెంటనే చెల్లించాలి. ఆశా కార్యకర్తల సమస్యలపై రేపు జరగబోయే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాను విజయవంతం చేయాలని చేవెళ్ల డివిజన్లోని ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో 2023లో సగం జిల్లాలకు మాత్రమే లెప్రసీ సర్వే డబ్బులు చెల్లించారని కొన్ని జిల్లాలకు ఇప్పటికీ సర్వే డబ్బులు చెల్లించలేదని అన్నారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చందనవెల్లి పిహెచ్సి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు



## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు



మందమర్రి డిసెంబర్ 3 (వాయిస్ టుడే): అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మందమర్రి పట్టణంలోని స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణలో మంగళవారం మనో వికాస్ పాఠశాల వారు అంతర్జాతీయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలకు ముఖ్యఅతిథిగా ఏరియా జిఎం జి దేవేందర్ హాజరయ్యారు. అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా సోమవారం మానసిక దివ్యంగా విద్యార్థులకు క్రీడ పోటీలు నిర్వహించారు ఈ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు జి.ఎం దేవేందర్,పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివ్యాంగ విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని దివ్యాంగ పిల్లలతో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతో ఓపికతో, శ్రమతో ,ఓర్పుతో, దివ్యాంగులకు చదువు చెప్పడం, కొన్ని పనులలో నేర్పరులుగా చేయడం ఇక్కడ వారికి శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు, ఆయాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. దివ్యాంగులు చాలా శక్తివంతమైన వారని వారిలో ఏదో తెలియని శక్తి దాగుందని దాన్ని వెలికి తీసి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అలాగే మనో వికాస్ స్కూల్ పిల్లలకు సింగరేణి ఉద్యోగులు కూడా సహకరిస్తున్నారని ,ఇంకా ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, డి.వై.పి.ఎం ఎండి. ఆసిఫ్, మనోవికాస్ స్పెషల్ స్కూల్ మందమర్రి ఇంచార్జ్ టి సురేఖ, టి రాజలింగు మందమర్రి పేరెంట్స్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ,తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.




## సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్త వహించాలి

ఏలూరు, డిసెంబర్3 (వాయిస్ టుడే ప్రతినిధి) ఆధునిక పరిజ్ఞానంతో సైబర్ నేరగాళ్లు సైబర్ నేరాలకు పాల్పడుతున్న నేపథ్యంలో అత్యంత జాగ్రత్త వహించాలని సైబర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధు వెంకటరాజు విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై ఏలూరు అమీనా పేటలో ఉన్న శ్రీ సురేష్ చంద్ర బహుగుణ పోలీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో విద్యార్థులకు సైబర్ క్రైమ్ సోషల్ మీడియా అనర్థాల పై మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సైబర్ సెల్ ఎస్ఐ మధు వెంకటరాజు విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ ఆధునిక కాలంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అరచేతిలో ఇమిడిపోయిన క్రమంలో ప్రపంచంలో ఏం జరిగినా అరక్షణంలో ప్రతి ఒక్కరికి తెలుసుకొనే విధంగా పరిజ్ఞానం ఉపయోగపడుతుందని, అటువంటి పరిజ్ఞానాన్ని ఉపయోగించి సైబర్ నేరగాళ్లు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. సైబర్ నేరగాళ్లు బారిన పడకుండా జాగ్రత్త పడాలి అంటే విద్యార్థి దశ నుంచి అవగాహన కలిగి ఉండాలని ఈ ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మీ చుట్టూ ప్రక్కల వారు లేదా మీ తల్లిదండ్రులు సైబర్ నేరాలకు గురి కాకుండా ఉండేలా ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు తెలియజేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930కి కాల్ చేస్తే పోలీసులు సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. విజ్ఞానానికి ఉపయోగించే సోషల్ మీడియాని దుర్వినియోగం చేసుకోకూడదని ఎస్సై హితవు పలికారు.



## విద్యకు అత్యధిక ప్రాధ్యాన్యత ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### మదనపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు

వాయిస్ కూడా మహబూబ్ నగర్ జిల్లా డిసెంబర్ 3: దేవరకద్రబీ మదనాపూర్ మండల్ కేంద్రంలో ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని బిసి పొలిటికల్ జెఎసి మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సందర్శించి, ప్రత్యేక అధికారి రేణుక సమక్షంలో వంటగది, వసతి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిసి పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ , ఆదేశాల మేరకు మంగళవారం పరిశీలించడం జరిగింది. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నట్లు విద్యార్థులు చెప్పడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ మధ్యనే మెస్ మరియు కాస్మొటిక్ చార్జీలు 40% పెంచిందన్నారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, బిసి పొలిటికల్ జెఎసి ఆధ్వర్యంలో దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయిస్తామని తెలిపారు. ప్రహరి గోడ లేకపోవడంతో విద్యార్థులకు చాలా ఇబ్బందిగా ఉందని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి ప్రహరీ గోడ నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు మంచి భోజనం, వసతి కల్పిస్తున్న సిబ్బందిని. అభినందించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ నాయకులు వెంకటన్న గౌడు, అంజన్న యాదవ్,రాఘవేందర్ గౌడ్,శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీమద్ది అంజన్న దర్శనం

### మంగళవారం సందర్భంగా ఆలయానికి పోటెత్తిన భక్తులు..

### స్వామివారివారి ఒక్కరోజు ఆదాయం లక్ష 94 వేలు..




జంగారెడ్డిగూడెం, డిసెంబర్ 3( వాయిస్ టుడే ప్రతినిధి) ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం గ్రామంలో తెల్ల మద్ది చెట్టు తొర్రలో స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో మంగళవారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తెల్లవారుఝామున ఆలయ అర్చకులు స్వామివారికి ప్రభాతసేవ, నిత్యార్చన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్వామివారికి ప్రీతికరమైన తమలపాకులతో విశేష పూజలు జరిగాయి. మంగళవారం కావడంతో దర్శనాలకు విచ్చేసిన భక్తుల హనుమద్ నామస్మరణతో ఆలయం మార్మోగింది. భక్తులు శ్రీస్వామి వారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ మద్ది ఆంజనేయస్వామి భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా భక్తులు కొలుస్తారు. ఆలయ అర్చకులచే అన్నప్రాసనలు, వాహన పూజలు చేయించుకున్నారు. మద్యాహ్నం 1.00 గంట వరకు దేవస్థానానికి వివిధ సేవల రూపేణ 1,94,722 రూపాయలు సమకూరాయి. ఆలయానికి విచ్చేసిన సుమారు 2000 మంది భక్తులకు స్వామి వారి నిత్యాన్నదాన సత్రం లో అన్నప్రసాద వితరణ చేశారు. శ్రీ స్వామివారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలక్కుండా ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పర్యవేక్షణలో అన్ని ఏర్పాటు చేసినట్లుఆలయ కార్యనిర్వహణాధికారిణి ఆర్.వి. చందన తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

### విద్యాభిమానులకు ఘనంగా శాన్వాతో సన్మానం




వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా డిసెంబర్ 3: దేవరకద్ర మండలం లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో మంగళ వారం మండలం పరిధిలో లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రగతి కి తనదైన శైలిలో చేయూతనిస్తున్న విద్యాభిమానులు రాజన్న గౌడ్, విద్యా వాలంటర్ గా సేవలందిస్తూ పాఠశాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న వెంకట్రాములులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ ఎం ఎస్.కల్పన అధ్యక్షతన వహిస్తూ ఈ వేడుకలో జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్ర శేఖర్ మాట్లాడుతూ దివ్యాంగులు తమ ప్రతిభతో వివిధ రంగాల్లో రాణించి ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. దివ్యాంగులు వికలత్వ భావనతో ఉండరాదని ఆత్మస్థైర్యం తో ,పట్టుదల,ప్రతిభతో రాణించాలని కోరారు. దివ్యాంగుల అభ్యున్నతికి ప్రభుత్వం వివిధ రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉన్నత, ప్రాథమిక పాఠశాలల హెచ్ ఎం లు కేకే శ్రీనివాస్, కల్పన, ఉపాధ్యాయులు, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి, చంద్ర శేఖర్, మురళీధర్, ఆప్ర ఖాద్రి, శంకర్, కమల్ రాజ్, మదన్ మోహన్ , సుజాత తో పాటు విద్యార్థులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వికలాంగులు ధైర్యం తో ఏదైనా సాధిస్తారు..

### అతను నా విద్యార్థి అయినందుకు ఎంతో గర్వంగా ఉంది..

### మురిగిపూడి ట్రస్ట్ చైర్మన్ సతీష్ కుమార్..

నెల్లూరు, డిసెంబర్ 3 (వాయిస్ టుడే ప్రతినిధి) : అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ప్రతి సంవత్సరం డిసెంబరు 3వ తేదీన నిర్వహించబడుతుంది అని, .రాజకీయ, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక పరంగా వికలాంగులు ఎదుగుదలను ప్రోత్సహించేలా ఈ దినోత్సవం తోడ్పడుతుందని ప్రజాసైన్స్ వేదిక నెల్లూరు పట్టణ అధ్యక్షులు సతీష్ కుమార్ పేర్కొన్నారు.వికలాంగుల



సమస్యలను పరిష్కరించి వారికి ఆసరానిచ్చి, వారు గౌరవంగా జీవిస్తూ సాధారణ జనజీవనంలో భాగమై అన్ని హక్కులు పొందేలా చూడడంకోసం 1992లో ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ఈ దినోత్సవం మొదలై,1998 నుండి ప్రతి సంవత్సరం వికాలాంగులకు సంబంధించిన ఒక అంశంతో అన్ని దేశాలు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాయి అని సతీష్ కుమార్ తెలిపారు.వికలాంగులు మానసిక ధైర్యాన్ని కలిగి ఉంటే ఏదైనా సాధించవచ్చు అనేదానికి ఉదాహరణ బ్రహ్మాస్ అకాడమీ డైరెక్టర్ బ్రహ్మానందరెడ్డి.లారీ యాక్సిడెంట్ వల్ల చేయి కొల్పోయినప్పటికీ ధైర్యం కోల్పోకుండా ఎదిగి బ్రహ్మాస్ అకాడమీ స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తూ ఎన్నో వేల మంది విద్యార్థులకు ఉచితంగా వివిధ పోటీ పరీక్షలకు అవసరం అయిన మెటీరియల్స్, శిక్షణ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. అంతేకాకుండా అతను నా విద్యార్థి అయినదులకు నేను ఎంతో గర్వపడుతున్నాను అని సతీష్ కుమార్ పేర్కొన్నారు. అందుకనే రెండు సంవత్సరాల క్రితం అతను చదివిన మన ఆర్ ఎస్ ఆర్ పాఠశాల విద్యార్దులు మధ్య ఆయనను సతీష్ కుమార్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అతను తన విద్యార్థి అయినందుకు తనకెంతో గర్వంగా ఉందని ఈ సందర్భంగా సతీష్ కుమార్ పేర్కొన్నారు.



# శిథిలవస్థలో వంతెన

**– రక్షణ కంచే కరువు ?**

**– ప్రమాదాలకు ఆస్కారం – స్పందించని అధికార యంత్రాంగం**

రాయికల్(వాయిస్ టుడే) రాయికల్ పట్టణంలోని ఇటిక్యాల రోడ్డుకు ఊగే వాగు లో లెవల్ వంతెన శిథిలమై పోతుంది, నిర్మాణం జరిగి అనేక సంవత్సరాలు కావడంతో ఇటీవల వచ్చిన భారీ వర్షాలకు దెబ్బతిన్నది చుట్టూ ఉన్న రక్షణ కంచెలు ఊడి పోయాయి, కొంచెం అదుపు తప్పితే ప్రమాదాలు జరిగే ఆస్కారం పుష్కలంగా ఉంది వంతెన పై నుండి ఇతర జిల్లాలకు మరియు రాష్ట్రాలకు అనేక వాహనలు నడుస్తుంటాయి దాంతో కొంచెం అటు ఇటు అయిన ప్రమాదం జరుగుతాయి, ఇట్టి సమస్య అధికారులకు తెలిసిన వారు మాత్రం స్పందించిన పాపాన పోలేదు, వారి నిర్లక్ష్యం, ప్రజ ప్రాణాలకు అటకం గా మారుతుంది, ప్రతి వాన కాలంలో ఈ వంతెన ముంపుకు గురి కావడంతో ఇటిక్యాల మల్లాపూర్ గ్రామాలకు పూర్తిగా రాకపోకలు నిలిపోతాయి నీటి ఉధృతి తగ్గితేనే మరల మొదలు అవుతాయి, ఇట్టి సమస్యలపై అధికారులకు అవగాహన ఉన్న స్పందన మాత్రం లేదు, హై లెవల్ వంతెన నిర్మాణం చేసి ఇట్టి సమస్యలకు చరమగీతం పాడాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

## మీరు అనుభవిస్తున్న మున్సిపల్ చైర్మన్ పదవి పొంగులేటి ఇచ్చిన బిక్ష

**కాపు సీతాలక్ష్మి స్థాయిని మించి మాట్లాడుతున్నారు**

**సుపరిపాలన అందిస్తున్న ఘనత మంత్రులదే**

**విలేకరుల సమావేశంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**

**పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్లు**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 3 : మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి కాంగ్రెస్ ప్రభుత్వంపై అడ్డగోలుగా నోరు పారేసుకుంటే సహించబోమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నతో పాటు పలువురు కౌన్సిలర్లు తీవ్రస్థాయిలో హెచ్చరించారు. మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెట్టిన భిక్షతో మున్సిపల్ చైర్ పర్సన్ పదవిని అనుభవిస్తూ కాంగ్రెస్ పాలనను విమర్శించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చైర్ పర్సన్ హెూదాలో ఉండి అభివృద్ధికి కోసం కృషి చేయాల్సింది తమ పార్టీ పెద్దల మెప్పు కోసం ప్రజల్లోకి తప్పుడు సాంకేతాలు వెళ్లేలా రాజకీయాలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. మున్సిపాలిటీ సొమ్మును చైర్పర్సన్ దారుణంగా దోచుకుందని విమర్శించారు. కోళ్ల వేస్టేజ్ టెండర్ విషయంలో భారీగా అవినీతి జరిగిందని ఇందులో ప్రధాన పాత్ర మున్సిపల్ చైర్పర్సన్ దేనని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో వెనుకబడిందన్నారు. పాత కొత్తగూడెంలో డబుల్ బెడ్ రూమ్ పథకం పూర్తిగా పడకేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పది సంవత్సరాల పదవిలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ పథకాన్ని పూర్తి చేయలేక పోయిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంకు వచ్చిన తర్వాత దశనివారీగా ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే ఇటు చైర్ పర్సన్ తో పాటు అటు గులాబీ నాయకులు విమర్శలు చేయడం బాధాకరమన్నారు. కాంగ్రెస్ అభివృద్ధిని చూసి ఓర్వలేకనే గులాబీ దళం విమర్శల బాట పట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల రైతులకు మేలు జరుగుతుందన్నారు. ముఖ్యంగా రుణమాఫీ చేయడం వల్ల ప్రతి రైతు ఆనందంతో ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన పాలనను అందిస్తున్న దిగ్గజ కాంగ్రెస్ మంత్రులను విమర్శిస్తే ఖబర్దార్ అంటూ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వైశ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్స్ తలుగు అనిల్, జయంతి, బాలిశెట్టి సత్యభామ, కాంగ్రెస్ నాయకులు బాలిశెట్టి సుందర్ రాజ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తుకి బాటలు వెయ్యాలి

**రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి రిటైర్డ్ ఐఎఎస్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్ 3 : ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యాలను సాధించే విధంగాబాటలు వెయ్యాలి అని అన్నారు.మంగళవారం రాష్ట్ర విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి అశ్వాపురం మండలం గొందిగూడెం గిరిజన సంక్షేమ బాలురపాఠశాల, వసతి గృహం, మణుగూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాల అశోక్ నగర్ ఎంపీపీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలు భాగంగా ఆయన పాఠశాలల్లో విద్యార్థులకు చేపట్టిన వసతి సదుపాయాలు, స్టోర్ రూమ్,మరుగుదొడ్లు,ల్యాబ్లు,వంటశాలలు స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. గొందిగూడెం గ్రామంలో గిరిజన ఆశ్రమ పాఠశాల లో మరుగుదొడ్లలో ట్యాప్ లు లీకేజీ ను గుర్తించిరిపేరు చేయించాల్సిందిగా ఆదేశించారు.వంటశాలలో మధ్యాహ్న భోజన పథకం మరియు వసతి గృహంలో విద్యార్థులకు ఒకే చోట వేరువేరు పదార్థాలు వండటం గమనించిన ఆయన ఒకే చోట విద్యార్థులకు వేరువేరు పదార్థాలు వడ్డించడం సరికాదని అందరికీ ఒకే రకమైన భోజనం అందించాలనిఆదేశించారు.విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వంటశాలలో యంత్ర పరికరాలు పనిచేయకపోవడం, కట్టెల పొయ్యి మీదవండటం ఆయన గుర్తించి వెంటనే వంట పరికరాలని రిపేరు చేయించాల్సిందిగా ఆదేశించారు.



## అచ్యుతాపురం పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

అనకాపల్లి, డిసెంబర్ 3 (వాయిస్ టుడే ప్రతినిధి) : పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులపట్ల మర్యాదగా వారి సమస్యలు పరిష్కరించే దిశగా సహకరించాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా హేతవు పలికారు. ముఖ్యంగా నిరుపేదలు, వృద్ధులు, మహిళల సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా సహకరించాలి అని అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ ను ఎస్పీ సందర్శించి, పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులు పట్ల ముఖ్యంగా నిరుపేదలు, వృద్ధులు మరియు మహిళలు సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా సహకరించాలన్నారు.బేసిక్ పోలీసింగ్ మరియు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, నాటు సారా తయారీ పై పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాల కట్టడికి ఆకస్మిక,డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎక్కువగా నమోదు అవుతున్న నేరాలు పై ఎస్ పి ఆరా తీశారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగిన సూచనలు ఇచ్చారు.రాత్రిపూట నేరాలకు అడ్డుకట్ట వేసేందుకు పోలీస్ గస్తిని పెంచాలన్నారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వారిని ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం ద్వారా తనిఖీలు నిర్వహించాలన్నారు. రౌడీ షీటర్స్ మరియు చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకోవాలన్నారు. అదే సందర్భంలో వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. సైబర్ నేరాలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు గురించి ప్రజలకు తెలియజేసి, సైబర్ నేరాలు జరగకుండా అడ్డుకట్ట వేయాలని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకున్నారు.జి.ఎం.ఎస్.కే లు అనుసంధానంతో సమస్యాత్మక ప్రాంతాలు మరియు వార్డులలో తరచూ సందర్శించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. అచ్యుతాపురం పరిధిలో ఉన్న నాలుగు రోడ్ల జంక్షన్ ను జిల్లా ఎస్పీ పరిశీలించి అక్కడ ఉన్న ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సూచనలు ఇచ్చారు. ఎస్పీ వెంట ట్రైని ఐపీఎస్ అధికారిని మనీషా రెడ్డి, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ నమ్మి గణేష్, ఎస్సైలు జి.సుధాకర్ , ఎం.వెంకటరావు మరియు సిబ్బంది ఉన్నారు.




**వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఈరోజు అర్బన్ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, అబ్జర్వర్ ఆయిల్ ఫీడ్ చైర్మన్ జాంగా రాఘవరెడ్డి గారు,అడిషనల్ కలెక్టర్ గంగాధర్,ముఖ్యఅతిథిలుగా హాజరయ్యారు.అనంతరం తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.**



## అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప స్వామి దీక్ష చేపట్టిన స్వాములు

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 3 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి పట్టణంలోని స్టేషన్ రోడ్ కాలనీలో గల అయ్యప్ప దేవాలయం నుండి పాత బస్టాండ్ వరకు నగర వీధులకుండా అయ్యప్ప ఉత్సవ విగ్రహ రథంతో నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు. ర్యాలీలో 18 గంద దీపాలు కన్నె స్వాములు పట్టుకొని, వారి వెంట అయ్యప్ప దీక్ష స్వాములు, మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పట్టణంలో శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక వ్యాపారస్తులు ప్రజలు అడుగడుగున కొబ్బరికాయలు కొట్టి స్వాగతం పలికారు. ఈ శోభాయాత్రలో స్వాములు సత్యం, రఘు, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా సాయి భోజన్

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి డిసెంబర్ 3 2024 (వాయిస్ టుడే) : ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం మధ్యాహ్నం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సహకారంతో గర్భిణులకు, బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ –రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

### వికలాంగులకు చేయూతనివ్వాలి

సమాజంలో మనతోపాటు కలిసి జీవిస్తూ మనతో సమానంగా పోటీపడుతూ ప్రపంచ మానవాళికి ఆదర్శంగా నిలుస్తున్న వికలాంగులకు సాటి మనుషులుగా మనమంతా తగిన చేయూతనివ్వాలని బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ రాజేశ్వరి కోరారు. తమ ట్రస్టు ఆధ్వర్యంలో కూడా అన్ని వర్గాల ప్రజలతో పాటు వికలాంగులకు సైతం సహాయ సహకారాలు సేవా కార్యక్రమాలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా అన్నదానం చేసే అవకాశం దొరకడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ సేవకులు ఈగురపు భాస్కర్, పోతురాజుల తిరుపతి, కాడపాక మహేందర్, ఎస్ డి షాహిన్ తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595 సంప్రదించాలని కోరారు.



## ఉద్యోగులకు మానసిక విశ్రాంతి అవసరం

**ఆర్టిసి డిపో మేనేజర్ తిరుపతి**

భద్రాచలం, డిసెంబర్ 03 (వాయిస్ టు డే ). నిత్యం ఎంతో పని ఒత్తిడి తో ఉండే ఉద్యోగ, కార్మికులకు మానసిక ఉపశమనం చాలా అవసరమని భద్రాచలం ఆర్ టి సి బస్ డిపో మేనేజర్ తిరుపతి అన్నారు. ఆర్టీసీ డిపో పరిధి లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, కార్మికుల కోసం మంగళవారం వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ వనభోజన కార్యక్రమం లో డిపో మేనేజర్ తిరుపతి మాట్లాడుతూ మారిన కాల మాన పరిస్థితుల్లో మనుష్యులు ఎంతో శారీరక, మానసిక ఒత్తిడికి గురై అనారోగ్య పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మానసిక ఒత్తిడి చాలా ప్రమాదకరమని ఆయన అభిప్రాయపడ్డారు. మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కోసం ఉద్యోగ, కార్మికులు కు ఈ వనభోజనాలు ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ వన భోజన కార్యక్రమం లో ఆర్టిసి ఉద్యోగులంతా ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆటపాటలతో ఉల్లాసం గా గడిపారు. ఈ కార్యక్రమం లో ఆర్టిసి డిపో సిఐ గౌతమి, టిఐ అల్లం నాగేశ్వరావు, స్టేషన్ మేనేజర్ వీర వెంకన్న, వెల్ఫేర్ సభ్యులు యుగంధర్, కవిత, మహిళా ఉద్యోగులు, అద్దె బస్సు డ్రైవర్లు వారి వారి కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు. కార్యక్రమం లో పాల్గొన్న ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలైన వారికి డిపో మేనేజర్ తిరుపతి బహుమతులు ప్రదానం చేసారు.

## యాదగిరిగుట్ట ఎమ్మెల్యే కార్యాలయం లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్యాలయంలో ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేయనున్నారు. దయచేసి మీ గ్రామానికి సంబంధించిన లబ్ధిదారులకు ఈ సమాచారం అందజేసి మీరు ఈ కార్యక్రమంలో తరలిరావాలని కోరారు.

# ప్రజా సంక్షేమ ప్రభుత్వం ఎన్నికై నేటితో ఏడాది పూర్తి

**ఘనంగా కేక్ కట్ చేసి సంబరాలు**

**పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి**




మక్తల్ డిసెంబర్ 3 వాయిస్ టుడే ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు జై కొట్టి నేటితో సరిగ్గా ఏడాది పూర్తయిందని, తెలంగాణ రాష్ట్రాన్ని అందించిన సోనియా గాంధీ రాహుల్ గాంధీ ల ఆశయాలకు అనుగుణంగా ప్రయాసంక్షేమాన్ని కొనసాగిస్తున్న సీఎం రేవంత్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా మక్తల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ప్రజా రంజక పాలన ప్రారంభమై ఏడాది పూర్తవుతోందని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అన్ని హామీలు నెరవేరుస్తూ దేశంలోనే కేవలం ఏడాది కాలంలో 50 వేల కోట్లకు పైగా రైతులకు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డిలో ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. దీంతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ల మార్గదర్శకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఇతర మంత్రుల నేతృత్వంలో ప్రజలకు అందించబడ్డాయని అన్నారు రాబోయే నాలుగేళ్లు సైతం ఇదే తరహాలో ప్రజాకర్షణ పథకాలను అమలు చేసి తెలంగాణ ప్రజల అభిమానాన్ని చురకొంటామని తెలిపారు. రాష్ట్ర ప్రజల సైతం కాంగ్రెస్ పార్టీకి అన్ని రకాలుగా అండగా నిలవాలని రాబోయే ఎన్నికల్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి మరోసారి కాంగ్రెస్కు అండగా నిలవాలని కోరారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.